ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12  సంచిక : 83  పేజీలు :12  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)  ప్రచురణ : విశాఖపట్నం  శనివారం 29 నవంబర్ 2025  వెల : 5/-రూ ॥

VOLUME :12  ISSUE :83  PAGES :12  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED : VISAKHAPATNAM  SAT 29 NOVEMBER 2025  PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




# అమరావతిలో బ్యాంకుల హబ్..

## 15 ఆర్థిక సంస్థల కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన నిర్మల

- కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చేతుల మీదుగా కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రూ.1,328 కోట్ల పెట్టుబడులు, 6,500కు పైగా ఉద్యోగాల అంచనా
- ఎస్బీఐ, ఎల్ఐసీ, నాబార్డ్ వంటి ప్రముఖ సంస్థల రాక

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిని ప్రధాన ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 15 బ్యాంకులు మరియు బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పొంగూరు నారాయణ హాజరయ్యారు.రాజధానిలోని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన ఉన్న సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంస్థల ఏర్పాటు ద్వారా రాజధానికి రూ.1,328 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా సుమారు 6,514 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఏపీసీఆర్డీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ చారిత్రక కార్యక్రమంలో రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అమరావతిలో కార్యాలయాలను ఏర్పాటు చేయనున్న వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, నాబార్డ్, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఐడీబీఐ వంటి ప్రముఖ జాతీయ సంస్థలు ఉన్నాయి. ఈ పరిణామంతో రాజధాని అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయని ప్రభుత్వం భావిస్తోంది.



### శంకుస్థాపన జరిగిన సంస్థలు, పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలు

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్?బీఐ): రూ.300 కోట్ల పెట్టుబడి, 2000 ఉద్యోగాలు
2. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.50 కోట్ల పెట్టుబడి, 160 ఉద్యోగాలు
3. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు: రూ.256 కోట్ల పెట్టుబడి, 1000 ఉద్యోగాలు
4. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.40 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
5. ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్): రూ.200 కోట్ల పెట్టుబడి, 400 ఉద్యోగాలు
6. బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.40 కోట్ల పెట్టుబడి, 200 ఉద్యోగాలు
7. కెనరా బ్యాంక్: రూ.50 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
8. బ్యాంక్ ఆఫ్ బరోడా: రూ.60 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
9. ఇండియన్ బ్యాంక్: రూ.40 కోట్ల పెట్టుబడి, 105 ఉద్యోగాలు
10. నాబార్డ్: రూ.90 కోట్ల పెట్టుబడి, 160 ఉద్యోగాలు
11. పంజాబ్ నేషనల్ బ్యాంక్: రూ.15 కోట్ల పెట్టుబడి, 150 ఉద్యోగాలు
12. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్: రూ.4 కోట్ల పెట్టుబడి, 65 ఉద్యోగాలు
13. ఐడీబీఐ బ్యాంక్: రూ.50 కోట్ల పెట్టుబడి, 215 ఉద్యోగాలు
14. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ): రూ.22 కోట్ల పెట్టుబడి, 1036 ఉద్యోగాలు
15. న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్: రూ.93 కోట్ల పెట్టుబడి, 150 ఉద్యోగాలు



ఒకేరోజు 15 జాతీయ స్థాయి ఆర్థిక సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరగడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కేంద్రం రాజధాని అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.

## ట్రంప్ కీలక ప్రకటన.. ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్



- వైట్ హౌస్ సమీపంలో కాల్పుల నేపథ్యంలో వలసలపై ట్రంప్ కీలక నిర్ణయం
- 'థర్డ్ వరల్డ్' దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటన
- బైడెన్ ప్రభుత్వ వలస విధానాలపై తీవ్ర విమర్శలు చేసిన ట్రంప్
- చట్టవిరుద్ధ వలసదారులను దేశం నుంచి పంపివేస్తామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస విధా నంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైట్ హౌస్ సమీపంలో ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన

వివరాలు 2లో..

## ఆసియాలో పెరిగిన భారత్ పలుకుబడి..

### అమెరికా, చైనా తర్వాత మనమే



- ఆసియా పవర్ ఇండెక్స్ 2025లో భారత్‌కు మూడో స్థానం
- అగ్రస్థానంలో అమెరికా.. రెండో స్థానంలో చైనా
- 'మేజర్ పవర్' హోదాను అందుకున్న భారత్
- ఆర్థిక, సైనిక సామర్థ్యాలు పెరగడమే ప్రధాన కారణం

పెన్ పవర్ డెస్క్:ఆసియాలో అత్యంత శక్తిమంతమైన దేశాల జాబితాలో భారత్ తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత థింక్‌ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' విడుదల చేసిన 'ఆసియా పవర్ ఇండెక్స్ 2025'లో భారత్

వివరాలు 2లో..

## దేవతల రాజధానిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి

- 1631రోజులు కొనసాగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర
- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వం విధానం
- రాష్ట్రానికి నిర్మలా సీతారామన్ అన్నివిధాలా సహకరిస్తున్నారు
- 15 బ్యాంకు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్



పెన్ పవర్ డెస్క్: దేవతల రాజధాని, రైతుల త్యాగం అమరావతిని దెయ్యాలు విధ్వంసం చెయ్యాలని చూశాయి. మూడు రాజధానులపేరు తో మూడుముక్కలాట ఆడి ఒక్క ఇటుక పెట్టలేదు. నాటి ముఖ్యమంత్రి ఉండటానికి మాత్రం 700 కోట్ల తో ప్యాలెస్ కట్టుకున్నారు. ఎన్ని కుట్రలు చేసిన జై అమరావతి అన్న నినాదాన్ని ఆపలేకపోయారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిలో 15 జాతీయ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా

వివరాలు 2లో..

## అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి పాలన



పెన్ పవర్ డెస్క్:బ్యాంకులు, బీమా కంపెనీల శంకుస్థాపన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరై ప్రసంగించారు. జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శు భసూచికమన్నారు.బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా.

వివరాలు 2లో..

## ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం




- కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు
- లక్ష కంఠ భగవద్గీత పఠనం కార్యక్రమంలో పాల్గొన్నారు
- ఉడుపి బీజేపీ సుపరిపాలనకు కర్మభూమి అని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, 'లక్ష కంఠ భగవద్గీత పఠనం' కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు నగరంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు ఆయనపై పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణ మఠానికి చేరుకున్న మోదీకి,

వివరాలు 2లో..

## జనవరి 1... ఏఎంసీ జోన్ మావోయిస్టుల లొంగుబాటుకు ముహూర్తం ఖరారు

- త్రిరాష్ట్ర సరిహద్దులో మావోయిస్టుల సామూహిక లొంగుబాటుకు రంగం సిద్ధం
- జనవరి 1న ఆయుధాలు వదిలేస్తామన్న ఎంఎంసీ జోన్
- ఉత్తమ పునరావాస ప్యాకేజీ ప్రకటించాలని మూడు రాష్ట్రాలకు విజ్ఞప్తి
- ఈ ఏడాది పీఎల్‌జీఏ వారోత్సవాలు రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన
- కేడర్ సమన్వయం కోసం ఓపెన్ రేడియో ఫ్రీక్వెన్సీ విడుదల

వివరాలు 2లో..



## అమరావతి రెండో దశకు శ్రీకారం...

### కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్



- అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం
- ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల సేకరణకు నిర్ణయం
- ప్రభుత్వ భూమితో కలిపి మొత్తం 20 వేల ఎకరాలు సమీకరించాలని లక్ష్యం
- అభివృద్ధికి సహకరించాలని, ఐక్యంగా ఉండాలని రైతులకు సీఎం చంద్రబాబు సూచన
- ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే భూ సమీకరణ అని ప్రభుత్వం వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రెండో దశ భూ సమీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

వివరాలు 2లో..



## శ్రీలంకలో దిత్వా తుపాను బీభత్సం... 56 మంది మృతి

- శ్రీలంకను అతలాకుతలం చేస్తున్న 'దిత్వా' తుపాను
- భారీ వర్షాలు, వరదలకు 56 మందికి పైగా మృతి
- తమిళనాడు తీరం వైపు దూసుకొస్తున్న తుపాను
- శ్రీలంకకు సాయం అందించనున్న భారత నౌకాదళం
- ప్రభావిత ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసిన ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్:'దిత్వా' తుపాను శ్రీలంకలో పెను విధ్వంసం సృష్టిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా శుక్రవారం ఉదయం నాటికి మృతు ల సంఖ్య 56కు చేరింది. ఈ తుపాను ప్రస్తుతం ఉత్తర, వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరం వైపు వస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది.గత రెండు రోజులుగా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# లోకల్ బాడీ పోల్స్

## ఏపీ రాజకీయం మళ్లీ ముదురుతున్న వేడి

రాష్ట్ర రాజకీయ ప్రవాహాన్ని నిర్ణయించనున్న స్థానిక యుద్ధం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రం మొత్తం ఆలుమగలు చర్చించేది ఒక్కటేలోకల్ బాడీ పోల్స్ ఎప్పుడు? ఎవరు ముందంజలో? ఎవరి దెబ్బకు ఎవరు నిలబడతారు? ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం చేస్తున్న సమీక్షలు, కమిటీ సమావేశాలు, ఫీల్డ్ రిపోర్టులు అన్నీ సూచిస్తున్నదేమిటంటేఏపీ స్థానిక ఎన్నికల కోసం కౌంట్‌డౌన్ మొదలైంది. పంచాయతీ నుండి కార్పొరేషన్ వరకు గడువులు దగ్గర, పోటీ తప్పని పరిస్థితి ప్రస్తుత సర్పంచులు, వార్డ్ సభ్యులు, ఎంపీ సభ్యుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు మాత్రమే ఉండనుంది. అదే సమయంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కౌన్సిలర్లు, కార్పొరేటర్ల పదవీకాలం మార్చి 2026 నాటికి ముగియనుంది. చట్టం ప్రకారం ఐదేళ్ల కాలం ముగియడానికి మూడు నెలలు ముందే ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే ప్రభుత్వ వర్గాల్లో, ఎన్నికల సంఘం కార్యాలయంలో ఒకే మాట "జనవరి నుంచి పోలింగ్ యంత్రాలు మళ్లీ మోగే అవకాశం ఉంది" కులగణన సంక్లిష్టత %–% ఎన్నికల షెడ్యూల్‌పై ప్రభావం? : అప్పటివరకు కులగణన పూర్తికాలేకపోతే మార్చిలో జరిగే పది తరగతి పరీక్షలు పూర్తయ్యాకే పంచాయతీలతో ప్రారంభించి, తరువాత మున్సిపాలిటీలు, తరువాత జడ్పీటీసీ–ఎంపీటీసీ పోల్స్ జరిపే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇకపోతే, గ్రామాల్లో ఇప్పటికే ఎలక్షన్ హీట్ మొదలైపోయింది. గౌరవాలు, ఆధిపత్యం, నాయకత్వంఏ పార్టీకి చెందిన వారైనా ఇప్పుడు సమీకరణలు సరిగ్గా వేసుకోవాల్సిన టైమ్ ఇదే. కూటమి ధీమా %–% "అధికారం ప్రజాభిమానం" హైలైట్ : 2024లో భారీ విజయం సాధించిన కూటమి (టీడీపీ%–%జనసేన%–%బీజేపీ) ఇప్పుడు స్థానిక ఎన్నికలను కూడా స్వింగ్ ఫేజ్లో చూసుకుంటోంది. ప్రజల్లో ప్రభుత్వంపై పాజిటివ్ మూడ్ ఉందని అంచనాలతో, ఈ ఎన్నికలు ప్రభుత్వం బలోపేతం అవ్వడానికి ఒక కీలక అవకాశంగా చూస్తున్నారు. టీడీపీ %–% రాష్ట్రవ్యాప్తంగా జడ్పీ, మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులన్నింటిపై దృష్టి. జనసేన %–% గోదావరి, రాయలసీమ జిల్లాల్లో సీరియస్‌గా గ్రౌండ్‌వర్క్. బీజేపీ %–% బలమైన క్యాడర్ ఉన్న ప్రాంతాల్లో టికెట్లు తీసుకుని గెలవడమే లక్ష్యం. కూటమి అంతర్గతంగా కూడా తమ బలం ఏంటో స్థానిక స్థాయిలో నిరూపించుకునేందుకు ఇది మంచి వేదిక. వైసీపీ %–% ప్రభుత్వం కోల్పోయిన తర్వాత 'వేడి' కాదు%ా% 'సైలెన్స్' ఎక్కువ? 2019%–%2024 మధ్య రాష్ట్రాన్ని మొత్తం నీలం రంగులో మార్చిన వైసీపీ ప్రస్తుతం మాత్రం తీవ్రమైన ఆత్మస్థైర్య సంక్షోభం ఎదుర్కొంటోంది. చాలా నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లు ఖాళీ ఉన్న నాయకులు చురుకుదనం తగ్గిన పరిస్థితి కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించని దశ గతంలో అధికారం అండతో 99% స్థానాలను కైవసం చేసుకున్న వైసీపీ%ా% ఇప్పుడు "పోటీ చేసే స్థోమత ఉందా?" అన్న ప్రశ్నే రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ. జగన్ ఇటీవల మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలను పిలిచి క్లాస్ తీసుకోవడం%ా% "యాక్టీవ్ కాదు అంటే రీప్లేస్ చేస్తా" అన్న హెచ్చరిక%ా% ఇవి అన్నీ కలిసి వైసీపీ లోపల గందరగోళ పరిస్థితిని తెలియజేస్తున్నాయి. పూర్వ వైభవం దూరమై%ా% లెక్కలు కూర్చుకుంటున్న వైసీపీ జగన్ స్వంత జిల్లాలో కూడా జడ్పీటీసీ సీట్లు కోల్పోవడం అసెంబ్లీ ఎన్నికల కోల్పోవడం క్యాడర్‌లో నిస్సత్తువ ఇవన్నీ కలిసి ఇప్పుడు వైసీపీకి లోకల్ బాడీ పోల్స్ పెద్ద పరీక్షగా మారాయి. ఏకపక్ష విజయం లక్ష్యంగా పెట్టుకుని నడిచిన పార్టీ%ా% ఇప్పుడు కనీసం పోటీ సరైన రీతిలో చేయగలదా అన్న అనుమానం రాజకీయ విశ్లేషకులలో స్పష్టంగా వినిపిస్తోంది. ప్రజాభిప్రాయంపార్టీల భవిష్యత్ దిశ : స్థానిక ఎన్నికలు అనేవి 'గ్రౌండ్ నిజం'ను బయటపెట్టే అత్యంత కీలక యుద్ధాలు. ఎవరి నాయకత్వం ఇంకా ప్రజల్లో ఉంది? ఎవరి క్యాడర్ బలంగా ఉంది? ఎవరి వర్గపోరు పోరు ఎవరికి రావచ్చు? ఈ ఎన్నికలు మాత్రమే చెప్పగలవు. చివరిగా విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఆంధ్రప్రదేశ్ త్వరలో మరో రాజకీయ మార్పు దశలోకి అడుగుపెట్టబోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం గ్రామస్థాయి పోరు కాదు ఇవి 2029 సాధారణ ఎన్నికల బాటను నిర్ణయించే తొలి పరీక్ష. కూటమి పటిష్ఠంగా ముందుకెళ్తుందా? వైసీపీ మళ్లీ లేచి నిలబడుతుందా? జనసేన%–%బీజేపీ ఎలా ప్రదర్శిస్తాయి? ఇది కేవలం ఓటు సమరం కాదు రాష్ట్ర రాజకీయ పటాన్ని మార్చే యుద్ధం. ప్రజలు ఎవరిని నమ్ముతారు? ఎవరిని తిరస్కరిస్తారు? దానికి సమాధానం రానున్న 4 నెలలలోనే రాబోతోంది.

# అమరావతి రెండో దశకు శ్రీకారం...

## కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇస్తూ మంత్రివర్గం తీర్మానించింది. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించాలన్నా, ఎయిర్‌పోర్ట్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే స్టేషన్ వంటి భారీ మౌలిక సదుపాయాలు నిర్మించాలన్నా భూమి అత్యవసరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారమే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, కేబినెట్ సమావేశంలో రెండో దశ భూ సమీకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో భూసేకరణ చేపట్టబోయే గ్రామాలను కూడా పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎంద్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి గ్రామాలను అధికారులు ప్రతిపాదించారు. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్య వివరాలపై అధికారులు సమర్పించిన నివేదికలను కేబినెట్ పరిశీలించింది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, ఎంద్రాయిలో 2,166 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 16,666 ఎకరాలతో పాటు ప్రభుత్వ, అసైన్డ్ భూములను కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.ఇప్పటికే మొదటి విడతలో రైతుల నుంచి సుమారు 34,000 ఎకరాలను ప్రభుత్వం సమీకరించింది. తాజాగా రెండో విడతలో మరో 20,000 ఎకరాలు సేకరించనున్నారు. వీటికి అదనంగా, సుమారు 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా సీఆర్డీఏకు అప్పగించనున్నారు. దీంతో రాజధాని నిర్మాణం కోసం మొత్తం దాదాపు 70,000 ఎకరాల భూమి అందుబాటులోకి రానుంది.

**రైతులు సహకరించాలి: సీఎం చంద్రబాబు**

ఈ నేపథ్యంలోనే గురువారం సచివాలయంలో రాజధాని రైతులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో, రాజధాని అభివృద్ధికి రైతులు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. రైతుల సహకారం లేకపోతే అమరావతి కేవలం ఒక మున్సిపాలిటీగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్గత విభేదాలు, అనవసరమైన జేఏసీలతో సమస్యలు సృష్టించవద్దని, ప్రతి చిన్న విషయానికీ సోషల్ మీడియాలో చర్చ చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. రైతులంతా కలిసికట్టుగా ఒకే 'అమరావతి అభివృద్ధి కమిటీ'గా ఏర్పడి రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కేబినెట్ నిర్ణయంతో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది.

# జనవరి 1... ఏఎంసీ జోన్ మావోయిస్టుల లొంగుబాటుకు ముహూర్తం ఖరారు

మావోయిస్టు ఉద్యమం పతనానికి అద్దం పట్టేలా సంచలన పరిణామం చోటుచేసుకుంది. మహారాష్ట్ర–మధ్యప్రదేశ్–ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ 2026 జనవరి 1న మూకుమ్మడిగా ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలుస్తామని అధికారికంగా ప్రకటించింది. ఇది త్రిరాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమం దాదాపుగా కుప్పకూలిపోయిందనడానికి స్పష్టమైన సంకేతంగా నిలుస్తోంది.

ఈ మేరకు ఎంఎంసీ జోన్ అధికార ప్రతినిధి 'అనంత్' పేరుతో ఒక పత్రికా ప్రకటనతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులకు వేర్వేరుగా లేఖలు విడుదలయ్యాయి. తాము లొంగిపోవడం లేదని, "పునరావాస మార్గాన్ని" ఎంచుకుంటున్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు. తమపై యాంటీ–నక్సల్ ఆపరేషన్లను తక్షణమే నిలిపివేయాలని, సాధ్యమైనంత ఉత్తమ పునరావాస ప్యాకేజీని ప్రకటించి, తమకు సురక్షిత మార్గాన్ని కల్పించాలని మూడు రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు. ఏ ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీ, గౌరవం ఇస్తుందో ఆ ప్రభుత్వంతోనే కలిసి నడుస్తామని అనంత్ తేల్చిచెప్పారు.ఈ ఏడాది జరగాల్సిన వార్షిక పీఎల్‌జీఏ వారోత్సవాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం గమనార్హం. కేడర్ ఎవరూ వ్యక్తిగతంగా లొంగిపోవద్దని, అందరూ సామూహికంగా జనవరి 1 వరకు ఆగాలని విజ్ఞప్తి చేశారు. సాయుధ పోరాటానికి ఇది సరైన సమయం కానందుకే ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంటున్నామని, ఇది సిద్ధాంతాన్ని మోసం చేయడం కాదని అనంత్ వివరించారు.వివిధ ప్రాంతాల్లో ఉన్న కేడర్‌తో సమన్వయం కోసం ఒక ఓపెన్ బాఫెంగ్ రేడియో ఫ్రీక్వెన్సీ నంబర్‌ను కూడా విడుదల చేశారు. డిసెంబర్ 2025 నెల మొత్తం, జనవరి 1న ఉదయం 11 గంటల నుంచి 11.15 గంటల మధ్య ప్రతి ఒక్కరూ ఈ ఫ్రీక్వెన్సీ ద్వారా సంప్రదింపులు జరపాలని ఆదేశించారు.

"మనం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం. కామ్రేడ్స్ అందరూ ధైర్యం కోల్పోవద్దు. మనం అందరం కలిసి జనవరి 1న పునరావాస మార్గంలో నడుద్దాం" అని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.ఈ లేఖలు అందిన విషయాన్ని మూడు రాష్ట్రాల ఉన్నత భద్రతాధికారులు ధృవీకరించారు. భద్రతా బలగాల నిరంతర ఆపరేషన్లు, 2025లో పెద్ద ఎత్తున లొంగుబాట్లతో మావోయిస్టుల నైతిక స్థైర్యం దెబ్బతిన్నదనడానికి ఈ ప్రకటన బలమైన నిదర్శనమని అధికారులు తెలిపారు. ఈ లేఖపై ప్రభుత్వాలు అధ్యయనం చేస్తున్నాయని, త్వరలోనే సమన్వయంతో కూడిన స్పందన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇటీవల పలువురు సీనియర్ నేతలు లొంగిపోవడం లేదా ఎన్‌కౌంటర్లలో మరణించడంతో ఎంఎంసీ జోన్ తీవ్రంగా బలహీనపడిన విషయం తెలిసిందే.

# ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం

- మొదటి పేజి తరువాయి

జగద్గురు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ స్వాగతం పలికి సత్కరించారు. విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాల పౌరులతో కలిసి లక్ష మంది ఏకకాలంలో భగవద్గీతను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని కూడా పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఉడుపి తనకు చాలా ప్రత్యేకమైన ప్రదేశమని అన్నారు. జనసంఘ్, భారతీయ జనతా పార్టీల సుపరిపాలన నమూనాకు ఉడుపి ఒక కర్మభూమి అని అభివర్ణించారు. 1968లోనే ఇక్కడి ప్రజలు జనసంఘ్ తరఫున వీఎస్ ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకొని సుపరిపాలనకు పునాది వేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. పర్యటనలో భాగంగా, కార్యక్రమానికి హాజరైన చిన్నారులు గీసిన చిత్రాలను వారి దగ్గర నుంచి సేకరించాలని ప్రధాని తన భద్రతా సిబ్బందిని కోరడం ప్రత్యేకంగా నిలిచింది.

# అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి పాలన

- మొదటి పేజి తరువాయి

రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి ధన్యవాదాలని అన్నారు.

# శ్రీలంకలో దిత్వా తుపాను బీభత్సం... 56 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

కురుస్తున్న కుండపోత వర్షాలతో శ్రీలంక అతలాకుతలమవుతోంది. దేశంలోని 25 జిల్లాలకు గాను 20 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, ద్వీపవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించామని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. సుమారు 12,000 కుటుంబాలకు చెందిన 43,000 మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమయ్యారు. తూర్పు తీరంలోని అంపారా, బట్టికలోవా, ట్రింకోమలీతో పాటు సెంట్రల్ ప్రావిన్స్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన క్యాండీ, నువారా ఏలియాలో పరిస్థితి తీవ్రంగా ఉంది.అనేక ప్రాంతాలు నీట మునగడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కొండ ప్రాంతాల్లో రవాణా స్తంభించిపోయింది. కార్లు నీటిలో కొట్టుకుపోవడం, ఇళ్ల పైకప్పులపైకి ఎక్కి ప్రజలు ప్రాణాలు కాపాడుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు శుక్రవారం సెలవు ప్రకటించింది. అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే గురువారం అత్యవసర సమావేశం నిర్వహించి, సహాయక చర్యల్లో పాల్గొనాలని ఎంపీలకు సూచించారు. మృతుల కుటుంబాలకు 10 లక్షల శ్రీలంక రూపాయల (సుమారు రూ. 2.9 లక్షలు) పరిహారం ప్రకటించారు. మరోవైపు, శ్రీలంక అభ్యర్థన మేరకు సహాయక చర్యల కోసం కొలంబోలో ఉన్న ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి హెలికాప్టర్లను పంపేందుకు భారత్ అంగీకరించింది.

# ట్రంప్ కీలక ప్రకటన.. ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్

- మొదటి పేజి తరువాయి

ఓ వలసదారుడు ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులపై కాల్పులు జరిపిన ఘటన నేపథ్యంలో.. మూడవ ప్రపంచ దేశాల (అభివృద్ధి పరంగా వెనుకబడిన పేద దేశాలను గతంలో అలా పిలిచేవారు) నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఓ నేషనల్ గార్డ్ చికిత్స పొందుతూ చనిపోయారు. మరోకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక, తాజాగా ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉద్యోగాలు, విద్య, ఆశ్రయం కోసం అమెరికాకు వెళ్లే లక్షలాది మందిపై తీవ్ర ప్రభావం పడనుంది.ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. అమెరికా సాంకేతికంగా పురోగతి సాధించినప్పటికీ, ప్రస్తుత వలస విధానం దేశ ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసిందని ఆరోపించారు. "అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకోవడానికి మూడవ ప్రపంచ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తాను. బైడెన్ హయాంలో అక్రమంగా దేశంలోకి వచ్చిన లక్షలాది మంది అనుమతులను రద్దు చేస్తాను. అమెరికాకు ఆస్తిగా కాకుండా భారంగా మారిన వారిని, మన దేశాన్ని ప్రేమించలేని వారిని తొలగిస్తాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

అంతేకాకుండా దేశ పౌరులు కానివారికి అన్ని రకాల ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాలపై ఆధారపడేవారిని, దేశ భద్రతకు ముప్పుగా మారేవారిని, పాశ్చాత్య నాగరికతకు అనుకూలంగా లేనివారిని దేశం విడిచి పంపిస్తామని హెచ్చరించారు. "ఈ పరిస్థితిని 'రివర్స్ మైగ్రేషన్' ద్వారానే సరిదిద్దగలం" అని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, అమెరికా వలసలను నిలిపివేసిన దేశాల జాబితాలో ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా ఖండాలకు చెందిన దేశాలు ఉన్నాయి. ఈ జాబితాలో ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్, ఇరాన్, క్యూబా, వెనెజులా, యెమెన్ వంటి దేశాలు ఉండటం గమనార్హం. వలసలను నిలిపివేసిన 'థర్డ్ వరల్డ్' దేశాల జాబితా ఇదే..

ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్, బురుండి, చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, క్యూబా, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లావోస్, లిబియా, సియెర్రా లియోన్, సోమాలియా, సూడాన్, టోగో, తుర్క్‌మెనిస్థాన్, వెనెజూలా, యెమెన్.

# ఆసియాలో పెరిగిన భారత్ పలుకుబడి.. అమెరికా, చైనా తర్వాత మనమే

- మొదటి పేజి తరువాయి

మూడో ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో నిలవగా, చైనా రెండో స్థానంలో ఉంది.

ఆసియాలోని 27 దేశాలు, ప్రాంతాల సమగ్ర శక్తిసామర్థ్యాలను అంచనా వేస్తూ లోవీ ఇన్‌స్టిట్యూట్ ఏటా ఈ నివేదికను విడుదల చేస్తుంది. సైనిక సామర్థ్యం, ఆర్థిక సంబంధాలు, దౌత్యపరమైన పలుకుబడి, సాంస్కృతిక ప్రభావం వంటి 8 అంశాల పరిధిలోని 131 సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లను కేటాయించారు. ఈ ఏడాది భారత్ 40 పాయింట్ల స్కోరుతో తన ర్యాంకును పదిలం చేసుకోవడమే కాకుండా, తొలిసారిగా 'మేజర్ పవర్' హోదాను అందుకుంది.కరోనా మహమ్మారి తర్వాత బలమైన ఆర్థిక పునరుజ్జీవనం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రాబల్యం, సైనిక సామర్థ్యం మెరుగుపడటం వంటి కారణాలతో భారత్ శక్తి పెరిగిందని లోవీ ఇన్‌స్టిట్యూట్ తన నివేదికలో పేర్కొంది.

ఇతర దేశాలతో పోలిస్తే భారత్ ముందున్నప్పటికీ, చైనాతో మాత్రం ఇంకా చాలా వ్యత్యాసం ఉందని నివేదిక స్పష్టం చేసింది.ఈ జాబితాలో 81.7 స్కోరుతో అమెరికా తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండగా, 73.7 స్కోరుతో చైనా రెండో స్థానంలో నిలిచి అమెరికాతో అంతరాన్ని తగ్గించుకుంటోంది. మరోవైపు 2019 తర్వాత రష్యా తన శక్తిని తిరిగి పుంజుకోవడం ఈ నివేదికలో ఒక ముఖ్యమైన అంశంగా నిలిచింది. జపాన్ శక్తి నిలకడగా ఉండగా, ఆగ్నేయాసియా దేశాలు స్వల్ప మెరుగుదలను కనబరిచాయి.

# దేవతల రాజధానిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి

- మొదటి పేజి తరువాయి

సీతారామన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉద్దండరాయు నిపాలెంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మా ట్లాడుతూ... చిన్న పిల్లాడి నుండి 80ఏళ్ల వృద్దుల వరకు జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు రైతులకు సంకెళ్లు వేశారు, మహిళా రైతులను పోలీసులతో బూటుకాళ్లతో తన్నించారు. 1631 రోజులు జరిగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర. 270 మంది రైతులు చనిపోయారు, 3 వేల మంది రైతులపై కేసులు పెట్టారు. ఆపేస్తే అగిపోవడానికి అది ఎవరి ఇంట్లో స్విచ్ కాదు, అమరావతికి శంకుస్థాపన చేసింది గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు. ముఖ్యమంత్రి గారు అడిగిన వెంటనే ప్రధాని మోడీజీ అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. ఇప్పుడు మంత్రి నారాయణ అధ్వర్యంలో అమరావతి పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి.

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ

**ప్రజా ప్రభుత్వం విధానం.**

స్త్రీ శక్తి అంటే నాకు మొదటి గుర్తు వచ్చే మొదటి పేరు నిర్మలా సేతారామన్. ఇప్పుడు ఆవిడ ఎంత ప్రశాంతంగా ఉన్నారో.. పార్లమెంట్ లో పూర్తి భిన్నంగా ప్రతిపక్ష నాయకులకు చుక్కలు చూపిస్తారు. మహిళలు ఎలా ఉండాలో ఆమెను చూస్తే అర్థమవుతుంది. ఆవిడ రికార్డులు ఎవరు బద్దలు కొట్టలేరు. ప్రపంచం లో అనేక మంది మహిళలు ఆర్థికశాఖ మంత్రులుగా ఉన్నారు. కానీ మన నిర్మలా సేతారామన్ గారు అందరి రికార్డులు బద్దలు కొట్టారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఆవిడ జీవితం మనకి ఒకపాఠం. లండన్ లో హెబిటేట్ అనే ఒక గృహాలంకరణ దుకాణంలో ఆమె ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించారు. 2008 లో బిజెపిలో చేరి అధికార ప్రతినిధి గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి అయ్యారు, ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అయ్యారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రపంచంలోని 100 మంది అత్యంత శక్తివంతమైన మహిళల జాబితా ప్రకటిస్తుంది. అందులో మన నిర్మలా సేతారామన్ వరుసగా 6 సార్లు శక్తివంతమైన మహిళలు గా నిలబడ్డారు. ఎంత ఎదిగినా సింపుల్ గా ఉండటం మేడమ్ ను చూసి నేర్చుకున్నాను. చేనేత చీరల్ని ప్రమోట్ చేస్తారు. అనేకసార్లు మంగళగిరి చీరలు కూడా ప్రమోట్ చేశారు. అందుకు మేడమ్ కి మంగళగిరి చేనేతల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే జిఎస్ టి 2.0 సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు కలిసి రాష్ట్రానికి సాయం చెయ్యాలని కోరినా వెంటనే స్పందించే అండగా నిలచారు మన నిర్మలా సేతారామన్ . ఆగిపోయిన అమరావతి పనులను సరైన దారిలోపెట్టి అవసరమైన ఆర్థికవనరులు అందించారు. పోలవరాన్ని గతంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి, కాఫర్ డ్యామ్, ఇతర ముఖ్యమైన కాంపొనెంట్స్ ని దెబ్బతీస్తే... ప్రత్యేకంగా నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేసి సరైన దారిలో పెట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు అర్ధరాత్రి 12గంటల సమయంలో ముఖ్యమంత్రితో మీటింగ్ పెట్టి నిధులు కేటాయించి స్టీల్ ప్లాంట్ ను సరైన దారిలో పెట్టారు. ఈరోజు ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది, దానికి కారణంగా భారతదేశంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇన్వెస్టిమెంట్. ఇప్పుడు అందరూ క్రెడిట్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. గూగుల్ విశాఖకు రావడానికి అండగా నిలబడి అవసరమైన భరోసా అందించారు నిర్మలా సీతారామన్ . ఆమె అండగా నిలవడం వల్లే అనుకున్న పనులు చేయగలుగుతున్నాం.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# రోడ్లు నిర్మాణ పనులు పరిశీలించిన టిడిపి నాయకులు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 28:** జీవీఎంసీ జోన్ 2 పరిధి 13వ వార్డు కనకదుర్గ నగర్ విష్ణుపురం కాలనీ, ఏఎస్ఆర్ నగర్,పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న సి సి రోడ్లు నిర్మాణ పనులను పరిశీలించిన వార్డు టిడిపి నాయకులు కెల్లా సత్యనారాయణ,వడిసెల శ్రీను.తదితరులు. జీవీఎంసీ ప్రత్యేక నిధులతో వార్డులో పలు అభివృద్ధి పనులకు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో పనులు సరవేగంగా జరుగుతున్నాయి.

జరుగుతున్న ప్రాణులు ప్రజలు వ్యక్తిగతంగా వారి ఇంటి ముందు జరుగుతున్న పనులను ప్రతివేక్షించాలని అదేవిధంగా వార్డులోని నాయకులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తూ ప్రజల సహకరించే విధంగా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సహకారంతో జరుగుతున్న పనులకు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలియజేశారు.

# నిర్లక్ష్యానికి కేరాఫ్ యు జి డి

క్రొత్త పనులకు తప్పా ..యు జి డి గోతులు మీకు కనబడవా,,,!

యుజిడిలో ఒకే ఒక్కడు వర్క్ ఇన్స్పెక్టర్ నరేష్,,ఆయన రూటే సప"రేటు"

పత్రికల్లో వార్తలు వస్తున్న మీరు పట్టించుకోరు అర్జీలు పెట్టిన బుట్టదాకలే !







పెన్ పవర్ PEN POWER పేన పవర్

జీవీఎంసీ జోన్ 2 పరిధిలో అసంపూర్తిగా యు జి డి పనులు

12 వ వార్డు క్రాంతినగర్ లో 6 నెలలుగా పూర్తికాని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

ఇబ్బంది పడుతున్న ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసిన చెప్పిన పట్టించుకోని అధికారులు

అరిలోవ 12వ వార్డు క్రాంతి నగర్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం మరియు పైపులైన్ కోసం తవ్వి సుమారు 6 నెలలు పైగా అవుతుందని ఇంతవరకు దీన్ని పైప్ లైన్ కోసం తవ్విన పూడ్చకుండా వదిలివేశారని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని,రేపు ఎల్లుండి రేపు ఎల్లుండి అంటు వాయిదా వేస్తున్నారని, నడవడానికి కూడా పలు ఇబ్బంది పడుతున్నామని, చీకటి పడితే మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది స్థానిక ప్రజలు అధికారులు తీరిపోయి వెంటపడుతున్నారు. అధికారులు స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను పూర్తిచేయాలని క్రాంతి నగర్ శ్రీ ప్రగతి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు నేదురు సత్యనారాయణ తెలియజేశారు.

వృద్ధురాలి వద్దకే వెళ్లి పింఛన్ అందజేసిన వెటర్నరీ అసిస్టెంట్

epaperpenpower.in
02 Nov 2025 - Page 6

**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు28:** తూర్పు నియోజకవర్గం ఆరిలోవ పరిసర ప్రాంతాలలో ప్రధాన రహదారులు వీధులలో అసంపూర్తిగా మిగిలిన యూజీడీ పనులు.పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని సిబ్బంది అధికారులు. ఆరిలోవ ప్రధాన రహదారులు వీధులలో సమస్యలను వర్క్ ఇన్స్పెక్టర్ నరేష్ దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొత్తగా వచ్చిన కాంట్రాక్టు పనులకు పచ్చ జెండా ఊపుతూ అట్టహాసంగా పనులకు ప్రారంభానికి ఏర్పాటు చేస్తారు.పనులు పూర్తయిన తరువాత ఎక్కడ పనులు అక్కడే వదిలేసి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారు.

కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తూ అంతా తానై మధ్యవర్తిగా వ్యవహరిస్తూ అసంపూర్తిగా ఉన్న పనులపై ఫిర్యాదులు వస్తున్నా దృష్టి సారించకపోవడంతో ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తం మవుతుంది.గ్రామ పెద్దల ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చిన వార్తలు వీరి కనిపించవా అంటూ ప్రజలు వీరి తీరును తప్పుపడుతున్నారు.

క్రాంతి నగర్లో నెలల తరబడి అసంపూర్తిగా ఉన్న పనులు, ఆరిలోవ కాలనీ ప్రధాన రహదారి పై యుసిడి కనెక్షన్ కోసం తవ్వి వదిలేసిన గోతులు వలన ఈ దారి ప్రయాణం అంటే వాహన చోదకులు భయపడుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి



- సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి
- పిజిఆర్ఎస్ కు 112 అర్జీలు
- జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్

**పాడేరు , పెన్ పవర్,నవంబర్ 28 :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 112 వినతులు వచ్చాయి. శుక్రవారం ఉదయం ఐ టీ డి ఏ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐ టీ డి ఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ తో పాటు.. ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ , అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ , పాడేరు సబ్ కలెక్టర్ (ఇన్ ఛార్జ్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి సేవా అభ్యర్థనకు ప్రతిస్పందన ఎంత సమయం పడుతుందో ఆ గడువు లోపు పూర్తి చేయాలని, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని , అర్జీలు నేటికి పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కి కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ( మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ ) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ , సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ , పౌర సరఫరాలు , ఆరోగ్య , అగ్రికల్చర్, విద్యాశాఖ , స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ , గ్రామీణాభివృద్ధి , పంచాయతీ రాజ్ శాఖ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని , సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కేంద్రం ద్వారా సమస్యలు పరిష్కరించడానికి జిల్లా అధికారుల స్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేసి జిల్లా అధికార యంత్రాంగానికి నివేదించాలన్నారు.

స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని

దుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ దుంబ్రిగుడ గ్రామం పోరాపు . దిలీప్ కుమార్ , తండ్రి పోరాపు . కొండలరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనారోగ్యంతో చనిపోయారు . కుటుంభ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా విద్యార్హతలు తగ్గట్టుగా కారుణ్య నియామకం కింద ఉద్యోగం త్వరగా ఇప్పించవలసినదిగా విన్నవించారు .కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ రామాపురం గ్రామస్తురాలు కింజేటి లక్ష్మి తమకు ఉన్న మూడు ఎకరాల భూమిని వేరే వ్యక్తులు అక్రమించుకొంటున్నారని ఆక్రమణదారులు చెర నుండి తమ భూమిని విడిపించాలని విన్నవించారు.

చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ చవటపు గ్రామస్తులు కె. నాగేశ్వరరావు , మంగు , రాము , సింహాచలం గ్రామంలో వాగు పొంగినపుడు గ్రామ సచివాలయానికి వెళ్ళడానికి పది కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సివస్తుందని వాగుపై బ్రిడ్జి నిర్మించడం ద్వారా దురాభారం తగ్గుతుందని , గ్రామంలో కాఫీ పంట పండించే రైతులకు ఆర్ వో ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.

దుంబ్రిగుడ మండలం కొర్ర పంచాయతీ కొర్ర గ్రామస్తులు సోనబారికి బాలరాజు , కృష్ణ , సుధ , సదానందం గ్రామంలో కొత్త త్రాగు నీటి ట్యాంక్ నిర్మించినా ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేయాలనీ , కొత్త సీ సీ రోడ్లు నిర్మించి , డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని , గ్రామంలో కొత్తగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

హుకుంపేట మండలం అండిభ పంచాయతీ అందిభ గ్రామం తామర్ల సత్యనారాయణ , సర్పంచ్, అండిభ గ్రామం నుండి రామచంద్రాపురం వరకు మూడు కిలోమీటర్ల పరిధి బి టి రోడ్డు , మొంథా తుఫాన్ కి ధ్వంసమైందని మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయలని అర్జీ సమర్పించారు .

జీ కే వీధి మండలం లగోరిపేట పంచాయతీ తూరు మామిడి గ్రామం శెట్టి. వెంకటరమణ గ్రామస్తుడు గ్రామంలో ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమణదారులు చెర నుండి విడిపించాలని అర్జీ సమర్పించారు .

పాడేరు మండలం పాడేరు పంచాయతీ లోచలపుట్టు గ్రామం దారకొండ. నాగలక్ష్మి ఏఎన్ఎం చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారు . కుటుంభ పోషణ కష్టముగా ఉంది కాబట్టి ఏదైనా ఉద్యోగ బృతి కల్పించమని కోరారు

జి . మాడుగుల మండలం వాజోర పంచాయతీ కొర్రపాడు గ్రామం జి . వెంకట్ గ్రామంలో మరణించిన ఆశ కార్యకర్త స్థానంలో కొత్తవారిని నియమించమని కోరారు .

ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఎ పిడి వి. మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బిఎస్ నంద్, జిల్లా ఖజానా లెక్కల శాఖ అధికారి ఆర్ ప్రసాద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్మోహనరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి. రమణ రావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి దేవేంద్రుడు, మరియు ఇతర జిల్లా అధికారులు, పలు మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ద్వారా గిరిజన ప్రాంత అభివృద్ధి సాధ్యం

అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోర్లె వీర వెంకట్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతో మాత్రమే గిరిజన ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోర్లె వీర వెంకట్ అన్నారు. కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా తన విధులు నిర్వర్తిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీలకు గ్రామసభలు నిర్వహించి, సమస్యలను పరిష్కరించడంలో, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని గోర్లె వీర వెంకట్ పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పక్కన పెట్టబడడం వల్ల గిరిజన ప్రాంతాలు నష్టపోయినందున, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయడం ప్రారంభమై, సర్పంచులకూ నిధులు కేటాయించడముతో అభివృద్ధి క్రమంగా సాధ్యమవుతోందని చెప్పారు.అనుకూలంగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మళ్లీ "2.0 పల్లె పండుగ" కార్యక్రమాన్ని రూ.6,787 కోట్లతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మరిన్ని రోడ్లు, మౌలిక సదుపాయాలు నిర్మాణం జరగబోతున్నాయి.

గోర్లె వీర వెంకట్ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి పక్కగా నిలిచితే, గిరిజన ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పక్కన పెట్టడం వల్ల గిరిజన ప్రాంతాలు నష్టపోతు నందున కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయటం ప్రారంభమై సర్పంచులకు నిధులు కేటాయించడంతో అభివృద్ధి క్రమంగా సాధ్యమవుతుందని చెప్పారు. గత ప్రభుత్వంలో సర్పంచులకు నిధులు విడుదల లేక అభివృద్ధికి దూరమైన తరుణంలో కూటమి ప్రభుత్వం ఆశా కిరణంల గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయటం హర్షనీయమని వీర వెంకట్ అన్నారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం సారాధ్యంలోనే గిరిజన పల్లెలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సర్పంచులపై దురుసుగా ప్రవర్తించిన ఎమ్మార్వో పై చర్యలకు డిమాండ్

- గిరిజన సర్పంచులను కించపరచడం సరికాదు.
- సర్పంచులు వి లక్ష్మణ్, ఎస్ నరసింగరావు, నొబీన, పూలమొత్తి, నేతలు.
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట సర్పంచుల ఆందోళన
- లేని పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని మండల సర్పంచుల పోరం హెచ్చరిక.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 28.** గిరిజన సర్పంచ్లపై దురుసుగా ప్రవర్తించిన ముంచంగిపుట్టు తహసిల్దార్ భాస్కర్ అప్పారావు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ముంచంగిపుట్టు మండలానికి చెందిన వనభసింగి పంచాయతీ సర్పంచ్ వి లక్ష్మణ్, ఏనుగు రాయి పంచాయతీ సర్పంచ్ ఎస్ నరసింగరావు, బుంగాపుట్టు పంచాయతీ సర్పంచ్ జె నొబిన, కరిముఖిపుట్టు పంచాయతీ సర్పంచ్ జి పూలమొత్తి, నాయకులు పత్రిక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఓ భూ సమస్య విషయమై మండల తహసిల్దార్ కార్యాలయంలో వెళ్లడం జరిగిందని, ఈ సందర్భంలో తహసిల్దార్ తమను కార్యాలయం నుండి బయటకు పొండని అనుచితంగా ప్రవర్తించినట్లు వారు పేర్కొన్నారు. భూములు గలవారితోనే కలసి తహసిల్దార్ మాట్లాడుతూ తమను కార్యాలయంలోపలికి రానీయక బయటనే నిరీక్షింపజేశారని, సర్పంచ్ లను,పెద్దలను బయటకు పంపించేసీ భూ దారులను మాత్రమే కార్యాలయాన్ని రప్పించి మీకు పట్టా ఎలా వచ్చింది? అని లేని పోని ప్రశ్నలు వేసి భూ దారులను భయపెట్టే ప్రయత్నం చేశారని, దీనిపై అడిగితే సర్పంచ్ లుగా ఉన్న తమపై ఆయన దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. కనీసం ఎమ్మార్వో మాట్లాడే అవకాశం కూడా తమకు ఇవ్వకపోవడం బాధాకరమని, గిరిజనులు కొండ వెదవలంటూ దుర్భాషలాడుతూ కించపరిచిన తహసిల్దార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తహసిల్దార్ లంచాలు తీసుకుంటూ ఓ వర్గానికి భూములు అప్పగింతకు మొగ్గు చూపినట్లు వారు ఆరోపించారు. గిరిజన ప్రాంతంలో పనిచేస్తూ గిరిజనులు కొండ వెధవలని కించపరిచిన తహసిల్దార్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్, విఆర్ఓ అనిల్ ప్రమేయంతో ఐదుగురు పట్టాదారులను లోపల పిలిచే విచారణ చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. గిరిజన సర్పంచులపై దుర్భాసలాడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షాన మరింత ఆందోళన ఉధృతం చేస్తామని మండల సర్పంచల పోరం హెచ్చరించింది. అయితే ఈ విషయమై మండల తహసిల్దార్ కు పాత్రికేయులు వివరణ కోరగా బొండపుట్టు భూ సమస్యలపై ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలను పిలిపించి సర్పంచులు లేకుండా విచారణ నిర్వహించమన్నారు. తనపై కూడా సర్పంచులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి భూ తగదలో ఉన్నవారిని సర్పంచులు తీసుకువెళ్లిపోయినట్లు ఎమ్మార్వో తెలిపారు. తాను దురుసుగా ప్రవర్తించలేదని భూపత్రాలు పరిశీలించి న్యాయం చేస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

## ఏనుగురాయి పంచాయితీలో "రైతన్నా!మీకోసం"

టీడిపి మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్, సర్పంచ్ వి లక్ష్మణ్, ఎం చిన్ని.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 28.** మండలంలో గల ఏనుగురాయి సచివాలయం పరిధిలో లుంగాపుట్టు, కొండపడ గ్రామాలలో "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశమైనట్లు టీడిపి మండల సెక్రటరీ కొంతేరి జగత్రాయి, స్థానిక సర్పంచ్ వి లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల్లో వైసీపీ పాలన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసి రైతులను రోడ్డు పాలుచేసిందని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. వాతావరణ మార్పులకు తట్టుకునేలా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యవసరమని వివరించమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్ని, పేసా పంచాయతీ కార్యదర్శి కె అర్జున్, జీ సత్యం కె గోవిద్, కె లక్ష్మణ్, కె బాబురావు,కె సూరిబాబు, కె భాస్కర్, జి తిరుపతి, పి సుందర్రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ గారికి వినతి

* గోమంగి కేంద్రంగా నూతన మండలం ఏర్పాటుకై మంత్రుల కమిటీ నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలి.




**పాడేరు , పెన్ పవర్,నవంబర్28:** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలాన్ని విభజించి గోమంగిని ప్రత్యేక మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రులు కమిటీ ఈనెల 5వ తేదీన గోమంగిని మండల కేంద్రంగా ఆమోదం తెలిపిన విషయం అందరికీ తెలిసిందే. మంత్రుల కమిటీ నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలని గోమంగి మండల సాధన సమితి నాయకులు పెదబయలు జెడ్పిటిసి సభ్యులు కూడ బొంజుబాబు,కుడా రాధాకృష్ణ, కొమ్మ అనంత పద్మనాభం, ఒక ప్రకటనలో తెలిపారు గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, గోమంగి మండలం గా ఏర్పాటు చేస్తే మారుమూల 13 పంచాయతీల అభివృద్ధి ఆదివాసీల సమస్యలు పరిష్కరించుకోవటం సౌలభ్యం అవుతుందని వారన్నారు. వారం రోజుల్లో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని మంత్రుల కమిటీ తెలిపిందని, అందుకే ఈరోజు మరొకసారి కలెక్టర్ గారికి గోమంగి మండలం ఏర్పాటు కొరకు వినతి ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి నాయకులు గల్లీలు రమేష్ బాబు, గంపరాయి రవి వర్మ, కే యువరాజు, కర్జ వై కుమార్, బి సుధాకర్, ఏ నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్మన్ పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి

* బీసీవై పార్టీ జిల్లా కమిటీ డిమాండ్



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 28:**బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామ చంద్ర యాదవ్ ఆదేశాల మేరకు వినతి పత్రం కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది గత 6నెలల నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చెయ్యాలి రాష్ట్రపతి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పీఎం జన్మన్ గృహ నిర్మాణాలు చేసుకోవడం కోసం లబ్ది దారులు తమకున్న పాత ఇల్లులను కూల్చి కొత్త నిర్మాణాలు చేపట్టారు సమయానికి బిల్లులు చెలిపు లేక నిర్మాణాలు అర్ధంతరంగా ఉండిపోయాయి ఉన్న ఇల్లులు తీసివేసి వర్షంకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు అలాగే నేటి చలికాలంలో తీవ్ర ఇబ్బందులు గురవుతూ వృద్ధులు పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు కవర్లు కప్పుకుని రేకు షెడ్లో నివాసం ఉంటున్నారు ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వారు తక్షణమే నిధులు విడుదల చెయ్యాలి మరియు రాష్ట్ర ప్రభుత్వం వాటా లక్ష రూపాయలు ఇస్తామన హామీని తక్షణమే అమలు చేసి మాట నిలబెట్టు కోవాలి మరియు( ఎన్ ఆర్ జి ఈ ఎస్) నుండి 39వేల రూపాయలు ఇప్పటికీ ఏ ఒక్కరికి జామ కాలేదు దీనికి రాష్ట్ర ప్రభుత్వమా..? లేదా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మా అనుప్రశ్నించారు..? తక్షణమే చెల్లించకపోతే బారి ఎత్తున్న బీ సి వై పార్టీ లబ్ది దారులు పక్షమున పోరాడుతుందని హెచ్చరించారు ఇంకా అధికారులు స్పందించని పక్షమున పార్టీ అధ్యక్షులు రామ చంద్ర యాదవ్ గారు స్పందిస్తూ ఈ సమస్యను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు కలెక్టర్ గారు స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకునివెళ్లి 20రోజులో పూర్తి సమాచారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిల్లో రాజన్, అరకునియోజకవర్గ నాయకులు సీదేరి భాస్కర రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్ టి సెల్ అధ్యక్షులు పాంగీ .నవీన్, మండల ఉపాధ్యక్షులు కిల్లో .సోమేష్, అరకు నియోజక టీడీపీ యూత్ అధ్యక్షులు కొర్ర సత్తిబాబు, పెదబయలు మండల నాయకులు కొర్ర అఖిల్, అనంతగిరి మండల నాయకులు వంతల రాజేష్, జి.మాడుగుల( బీసీవై) పార్టీ మండల అధ్యక్షులు వంతల మల్లేశ్వరరావు, హుకుంపేట మండల నాయకులు కిల్లో ప్రసాద్, డంబ్రిగుడ మండల నాయకులు సీదేరీ బాలరాజు, కొర్ర కామేష్, పాల్గొన్నారు.

## పెదవలసలో "రైతన్నా! మీకోసం" కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 28:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలోని పెదవలస గ్రామంలో టీడీపీ మండలాధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో "రైతన్నా! మీకోసం" కార్యక్రమం గురువారం నిర్వహించారు. కొండలరావు కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందేలా కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో సమాజంలో మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా డిమాండ్ ఆధారిత పంటలను రైతులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో సాంకేతికతను అనుసరిస్తే రైతులకు మరింత లాభాలు చేకూరతాయని తెలిపారు.అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు ప్రభుత్వం ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని, అందులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా రూ. 14,000 అందించబడినట్లు వెల్లడించారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, మాజీ జెడ్పిటిసి గంట నలిని, ఏఎంసి డైరెక్టర్ మొట్టడం శరభన్నదొర, సంకడ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్, పాడి శ్రీనివాసరావు, పెదవలస గ్రామ కమిటీ అధ్యక్షులు నూకరాజు,పెసా ఉపాధ్యక్షులు కంకిపాటి గిరిబాబు, దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ కొరుప్రోలు మహేష్, 43వ బూత్ ఇంచార్జ్ గడుతూరి ఈశ్వరరావు, 42వ బూత్ ఇంచార్జ్ కంకిపాటి శ్రీనివాసరావు, లక్కవరపేట గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్వారీల వలన నష్టపోతున్నామని ఫిర్యాదు చేసిన బాధితులపై మైనింగ్ మాఫియా అధికారులు ప్లాన్ ప్రకారం దాడి చేయించారు

* బాధితులు ఆదివాసి నాయకుల పై వేసిన అక్రమ కేసులు తొలగించాలి



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 28:**గత ఎనిమిది నెలల నుండి రంపచోడవరం మండలంలోని నరసాపురంలో గ్రామం లో గల నల్లరాయి క్వారీల వలన నష్టపోతున్న ఆదివాసీలు న్యాయం చేయాలని, బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శాంతియుతంగా పోరాటాలు చేస్తున్నందుకు మైనింగ్ మాఫియా మరియు స్థానిక మైనింగ్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ కలిసి కొంతమంది ఆదివాసీలను రెచ్చగొట్టి అన్యాయం జరుగుతుందని అధికారులకు ఫిర్యాదు చేసినందుకు కక్ష కట్టి దాడి చేయించారని, కావున మైనింగ్ ఏడి, రంపచోడవరం తాసిల్దార్ పై ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీ శుక్రవారం నాడు కలెక్టర్ గ్రీవెన్స్ నందు ఫిర్యాదు చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల .నాగేశ్వరరావు తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లరాయి క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులకు న్యాయం చేయాలని, క్వారీ వలన ప్రజల ఆస్తి నష్టం పర్యావరణ కాలుష్యం జరుగుతుందని కావున తక్షణమే క్వారీ నీ మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయం చేయాలని అడిగినందుకు ప్రజల్ని రెచ్చగొట్టి దాడి చేసిన పాడేరు మైనింగ్ ఏడి, రంపచోడవరం తాసిల్దార్, మరియు క్వారీ నిర్వనా దారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. నష్టపోతున్న బాధితులు, దాడికి గురైనటువంటి బాధితులపై ఉద్దేశపూర్వకంగానే మైనింగ్ మాఫియా స్థానిక అధికారులు తప్పుడు కేసులు పెట్టించారని ఆ కేసులను తొలగించాలనీ లేని యడల దసలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. బాధితులను కొట్టించడమే కాకుండా వారిపై తప్పుడు కేసులు పెట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తప్పుడు కేసులు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు డివిజన్ నాయకులు సోమేల.చంద్రబాబు సోమేల. బాలరాజు.
కిల్లో రాజారావు దూసరి చిన్నారావు కిల్లో. బాబురావు. కిల్లో .చిన్నారి ,తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వాడకం వల్ల మానవుని మనుగడకు ఎంతో మేలు



గోమంగి మండల సాధన సమితి బృందం .

**పాడేరు , పెన్ పవర్,నవంబర్ 28:** ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యం తమ చేతుల్లో లేదనడానికి ఎటువంటి సందేహమే లేదు. వ్యవసాయ ఉత్పత్తులు మొత్తం ఎరువుల కోరల్లో చిక్కుకుపోయింది. దాంతో ప్రజా ప్రయోజనానికి ఎంతో నష్టం వాటిల్లే క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు కూడా చిరుధాన్యాల వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని బారి ఎత్తున ప్రచారం కూడా ముమ్మరం చేస్తుంది. అందులో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐ టి డి ఏ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సాధికారత సంస్థ ద్వారా ప్రతి శుక్రవారం

ఐ టి డి ఏ లో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల్లో నుండి వస్తున్న కల్పిదారులకు ప్రచారం చేయడంతో పాటు కొనుగోలు వాటి వాడకం వల్ల మానవుని మనుగడకు ప్రయోజనాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రచారం చేసే క్రమంలో పెదబయలు మండలానికి చెందినా గోమంగి మండల సాధన సమితి బృందం బొంజు బాబు జెడ్పీటీసీ వారి టీమ్
కూడా రాధాకృష్ణ, కొమ్ము అనంత పద్మనాభం, వై కుమార్, రవి వర్మ, రమేష్ బాబు, యువరాజ్, లు స్వయాన మిలిట్స్ తో తయారు చేసిన రాగి అంబలి కొని తాగుతూ ప్రచారం చేశారు. దాంతో స్పందనకు వచ్చిన పలువురు వారి ప్రచారానికి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి బృందం వారు మీడియాతో మాట్లాడుతూ.. మన పూర్వీకులు చిరుధాన్యాలు పండించి వాటినీ వద్దం వల్ల ఆరోగ్యంగా ఉంటూ ఎక్కడ పని చేసేవారని, అదికంగా ప్రోటీన్స్ మానవుని మనుగడకు ప్రయోజనాలను అందించే విధంగా ఉండేదని అన్నారు. కాగా ఇప్పుడున్న జనరేషన్లో ఇదేమీ ఎక్కడం లేదని రకరకాల తినుబండారాలు తింటూ కావాలనే అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటూ ఆసుపత్రి పాల్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికార్లు చిరుధాన్యాల వ్యవసాయ రంగం అభివృద్ధి కి ఎంతో కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతు సాధికారత సంస్థ ప్రతినిధి చిట్టపులి. జగదాంబ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 28.** ఉపాధి హామీ పథకంలో ముంచంగిపుట్టు మండలంలో పని చేస్తున్న ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం జరిగాయి. కార్యవర్గం నూతన అధ్యక్షుడిగా వెంగడ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా వంతాల సునంతరావు, గౌరవ అధ్యక్షులుగా లోకి నాయక్ రాజేంద్ర ఎన్నికయ్యారు. సలహాదారులుగా అంబిరు కేశవరావు, పూజారి గణపతి ఎన్నిక కాగా, కార్యదర్శిగా మఠం ముక్కి రాంబాబు, కోశాధికారులుగా మినుముల మణి, దేసిది పుష్ప ఎన్నికకాబడ్డారు. క్షేత్ర సహాయకుల కార్యవర్గ సభ్యులుగా కిలో భరత్, కోడా నీలకంఠం, కిల్లో కృష్ణారావు, వంతల పొదలం, తమర్భ భూపన్న దొర, కొర్రా పవిత్ర మోహన్ లు ఎన్నికకాబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంగడ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత జీవిత భత్యాల పెంపుదల కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# పాడేరు శ్రీశ్రీశ్రీ మొదకొండమ్మా ఆలయంలో నిత్య అన్న సమారాధన

ఆలయానికి వచ్చే భక్తులు చుట్టూ పక్కల గ్రామాలనుంచి వచ్చే ప్రజలు ఆకలి తీరుస్తున్న ఆలయకమిటి .



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 28:**శుక్రవారం రోజున పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగినది సుదీర్ఘ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి ఉత్తరాంధ్ర వెలవెలుపుగా కోరుకుంటే కోరికలు తీర్చే కలపవెల్లిగా పేరుగాంచిన శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమ స్వీకరించడం మాకు ఎంతో ఆనందంగా ఉందంటూ భక్తులు ఆలయ కమిటీ వారిని అభినందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కే.చంద్రమోహన్ ,కుమార్ గూడెపు .సూర్య ప్రకాష్, లకే .రత్నబయి పలాసి. రమణమ్మ ,కిల్లు. వరలక్ష్మి మోద. స్వరూప గుమస్తా, ఏ .సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి మూవీ మేకర్స్ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీలేరులో వైద్య శిబిరం



* ముఖ్యఅతిథిగా పాల్గొన్న నటుడు సాయికుమార్
* ప్రముఖ దర్శకులు శివ నిర్వాణ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 28:**అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరు గ్రామంలో శుక్రవారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సూచనల మేరకు, చింతపల్లి ఎఎస్పీ నవజ్యోత్ మిశ్రా ఆధ్వర్యంలో మైత్రీ మూవీ మేకర్స్ మరియు జిల్లా పోలీసుల సంయుక్త ప్రతిపాదనతో ఈ శిబిరం ఏర్పాటు చేశారు.సీలేరు రామాలయం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రముఖ సినీ నటుడు సాయికుమార్, దర్శకుడు శివ నిర్వాణ ప్రారంభించారు. శిబిరంలో సుమారు 306 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హాజరైన వారికి ఉచిత భోజన సౌకర్యంతో పాటు దూరప్రాంతాల నుంచి వచ్చిన వారికి రవాణా సౌకర్యం కూడా కల్పించారు.ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు, జిల్లా ఎన్‌సీడీ %ఃడ% సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పి. నారాయణరావు, సికిల్ సెల్ అనీమియా ప్రోగ్రామ్ అధికారి కోట్ని బాబ్జి, దంతవైద్యుడు చంద్రశేఖర్, ప్రసూతి వైద్య నిపుణురాలు జి. స్మృతి, చిన్నపిల్లల వైద్య నిపుణులు మణికంఠ, హెూమియో వైద్యురాలు సృజనారాయ్ తదితరులు వైద్యసేవలు అందించారు.

**విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని సాయి కుమార్ సూచన:**

వైద్యశిబిరానికి హాజరైన సినీ నటుడు సాయికుమార్, దర్శకుడు శివ నిర్వాణ విద్యార్థులకు నైతిక విలువలు, లక్ష్యసాధనపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీకేవీధి సీఐ సుధాకర్,ఎస్ఐ యాసీన్,ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఏఈఈ సురేష్, ఎంపీటీసీ సాంబమూర్తి, సర్పంచ్ దుర్జో తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 28:**అల్లూరి జిల్లాలోని పాడేరు మండలం గుత్తుల పుట్టు పంచాయతీలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ

ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలన్నదే చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని విశ్వసించే చంద్రబాబు రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. 'రైతన్న మీకోసం' కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి పంటల ప్రయోజనాలు, రైతు ఆర్థిక అభివృద్ధికి చేయాల్సిన చర్యలను వివరించుతున్నామని చెప్పారు.

రాష్ట్రంలో నీటి భద్రత కోసం ప్రాజెక్టుల్లో నీటిని నింపే కార్యక్రమాలను వేగవంతం చేశామని, డిమాండ్ ఆధారిత పంటలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా చేపట్టేందుకు రైతులకు తరిపి పంపిణీ జరుగుతోందన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ పెట్టుబడులు రాబడుతున్నాయని, ఇప్పటికే సిఐఐ సదస్సులో 13 వేల కోట్ల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఎంఓయూలు కుదిరాయని చెప్పారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసి వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెంచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి ?14,000 చొప్పున మొత్తం ?63.10 కోట్ల సహాయం కూటమి ప్రభుత్వం అందించిందన్నారు.

సూపర్ సిక్స్ హామీలను 17 నెలల్లో సూపర్ హిట్ చేసిన నాయకుడు



చంద్రబాబేనని, తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత బస్సు, దీపం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, 20 లక్షల ఉద్యోగాలు, మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాలు వేగంగా అమల్లో ఉన్నాయి అని తెలిపారు.

2047 నాటికి రాష్ట్రాన్ని 308 కోట్ల ఆర్థిక వ్యవస్థగా మార్చి, ప్రజల తలసరి ఆదాయాన్ని ?55 లక్షలకు పెంచే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి, జిసిసి డైరెక్టర్ బొర్రా. నాగరాజు, స్థానిక అధికారులతో పాటు సర్పంచులు, పార్టీ నాయకులు, మహిళలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 76,86 వార్డ్ ల వైసిపి నూతన పరిశీలకులు నియామకం





**కూర్మన్నపాలెం : పెన్ పవర్, నవంబర్ 28:**వైస్సార్సీపీ 76వ వార్డు పరిశీలకుడిగా ముద్దపు. దామోదరరావు,86వ వార్డు పరిశీలకుడిగా ప్రగడ. శ్రీనివాసరావు,ని నియమించిన సందర్బంగా 87వార్డు వైస్సార్సీపీ అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ గాజువాక ఇంచార్జి తిప్పల. దేవన్ రెడ్డి ని, మాజీ ఎమ్మెల్యే తిప్పల. నాగిరెడ్డి ని ఇద్దరిని కలసి సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వైస్సార్సీపీ నాయకుడు గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు చిత్రాడవెంకటరమణ,బొడ్డ. సన్యాసిరావు,గోనప. సన్యాసినాయుడు,దుగ్గపు.దానప్పలు,ప్రగడ. శంకరరావు,బొడ్డ. వెంకటసురి,బొండా.గోవిందరాజులు,గాలి నంద్,మురళి,గున్న.రామారావు,దాక.సత్తిబాబు,పూడి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో ప్రత్యేక అధికారి జ్ఞానవేణి ఆకస్మిక తనిఖీలు





**పద్మనాభం,పెన్ పవర్ నవంబర్ 28 :**పద్మనాభం మండలంలో శుక్రవారం ప్రత్యేక అధికారి జ్ఞానవేణి పలు శాఖల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా రెడ్డిపల్లి అంగన్‌వాడి కేంద్రాన్ని సంద ర్శించి, పిల్లలకు అందించబడుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడి సిబ్బం దికి శుభ్రత, సమయపాలన, సేవా నాణ్యతపై సూచనలు చేశారు.తరువాత గ్రామ సచివాల యాన్ని సందర్శించిన ఆమె, సచివాలయ సి బ్బంది పనితీరును సమీక్షించి, ప్రజలకు మెరు గైన సేవలు అందించాల్సిందిగా పలు సూచనలు ఇచ్చారు.అదేవిధంగా ఎం.పి.పి. స్కూల్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విద్యార్థుల హాజ రు, తరగతి గదుల పరిస్థితి, బోధన విధానాల ను పరిశీలించారు. అక్కడి ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాలు మెరుగుపరచడా నికి అవసరమైన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామల, ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తిదాయకం : పల్లా శ్రీనివాసరావు





**గాజువాక పెన్ పవర్, నవంబర్ 28:**పారిశ్రామిక ప్రాంతం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 135 వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ లకు,బడుగు బలహీన వర్గాలకు,ఆరాధ దైవం, ప్రత్యేకంగా స్త్రీ లకు విద్యాదాత, మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకొని ప్రతిఒక్కరు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గాజువాక నియోజవర్గం సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు,గాజువాక నియోజకవర్గం బీసీ సెల్.ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,కార్యక్రమంలో మార్కెటింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామ్ బాయి,బీసీ సెల్ అధ్యక్షుడు తమిరె శివ ప్రసాద్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డీవీ. సత్యారావు, గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి భవాని,నాయకులు అరుణ్ కుమార్ వెంకట్రావు,పోలారావు, 85 వార్డు అధ్యక్షుడు కర్రి దశ%శీ%ద్ర , మైనార్టీ విభాగ అధ్యక్షుడు షేక్ ,రెహమాన్, గంధం యజ్ఞప్రియ ,జ్యోతి, స్వాతి , కిల్లాడి సంతోష్ కుమారి, గల్లా హనిత్, శ్వేత కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత మహాసభలను జేయప్రదం చేయాలి.

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన లేబర్ కోడ్లను రద్దుచేయాలి.

పోస్ట్రరిలీజ్ చేసిన సీఐటీయూ హుకుంపేట మండల కమిటీ.



**హుకుంపేట పెన్ పవర్ నవంబర్ 28**:అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం డిసెంబర్ 31నుండి జనవరి 4వరకు జరిగే అఖిల భారత సీఐటీయూ మహాసభలను జేయప్రదం చేయాలని హుకుంపేట మండల సిఐటీయూ మండల కమిటీ నాయకులు గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు వి లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు నిర్వీర్యం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు అన్నారు.అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు అని అన్నారు.

వాటిని తక్షణమే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో తీవ్రస్థాయి కార్మిక ఉద్యమాలు తప్పవని వారు హెచ్చరించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి. స్కీమ్ వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలివేజ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు, విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు.కనీస పెన్షన్ నెలకు రూ 9000 ఇవ్వాలని, ఓపీస్ ను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి హైమావతి కె రామారావు, జి ఆనంద్ కౌసల్యా టి క్రిష్ణరావు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ లో షటిల్ టోర్నమెంట్

బహుమతుల ప్రధానమహొత్సవంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం





**గాజువాక : పెన్ పవర్ , నవంబర్ 28:** నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి తిరుమల నగర్ లో షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ పాల్గొని గెలిపొందిన వారికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ వార్డ్ పరిధిలో క్రీడలు పట్ల ఆసక్తి చూపిస్తున్నారని, పిల్లలు పెద్దలు చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రిడల పట్ల మక్కువ చూపించాలని ఇంత మంచి కార్యక్రమం లో భాగస్వామ్యం చేసిన వారికి ధన్యవాదములు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో గణేష్, రామారెడ్డి,రాజు, రత్నం, మూర్తి రమేష్ , వడ్లపూడి వాసు , జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగికవేధింపులు,బాల్యవివాహాలపైన్యాయ విజ్ఞాన సదస్సు

ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డి. శ్రీ భరణి

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 28 :-** చింతపల్లి ఐసిడీఎస్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డి. శ్రీ భరణి అధ్యక్షత వహించారు. సదస్సులో మాట్లాడిన జడ్జి శ్రీభరణి మహిళల్లో చట్టపరమైన అవగాహన పెంపు అత్యంత అవసరమని పేర్కొన్నారు. లైంగిక వేధింపులు, గృహ హింస, వరకట్న వేధింపులు వంటి కేసులు ఇంకా సమాజంలో కనిపిస్తున్నందున, ఇలాంటి పరిస్థితుల్లో చట్టం అందించే రక్షణను మహిళలు తెలుసుకోవాలని ఆమె సూచించారు. ఏ వేధింపులైనా ఎదురైతే ఆలస్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అవసరమైతే కోర్టులను నేరుగా సంప్రదించవచ్చు అని వివరించారు. బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, అమ్మాయిల విద్య-భద్రత-హక్కుల పరిరక్షణలో ఇది కీలక నిర్ణయం అని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లల్లో నైతిక విలువలు, గౌరవ భావన, మంచితనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు జీవన విలువలను అర్థం చేసుకుంటేనే సమాజం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని పేర్కొన్నారు. భార్యాభర్తల వివాదాలు హింసకు దారితీసే స్థితి వస్తే చట్టపరంగా శిక్ష తప్పదని హెచ్చరించారు. వరకట్నం ఇవ్వడ తీసుకోవడం రెండూ నేరమేనని, చట్టం ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తుందని ఆమె స్పష్టంచేశారు. సదస్సులో న్యాయవాదులు, ఐసిడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ సౌజన్య, డి. జయ భారతీ, న్యాయవాదులు రావాడ





సత్యనారాయణ, ఎన్. నూకరాజు, చింతపల్లి ఎస్సై వి. వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ ఎస్సై రాంబాబు, జీకే వీధి ఎస్సై సురేష్, పారాలీగల్ వాలంటీర్లు పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ, కోర్టు సిబ్బంది, ఐసిడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 23-24న విశాఖలో ఘనంగా 'పీసా మహోత్సవ్-2025'





## కార్యక్రమాల సిద్ధతపై కేంద్ర-రాష్ట్ర అధికారుల సమీక్ష

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28 :** పంచాయతీ రాజ్ విస్తరణ చట్టం 1996 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది డిసెంబర్ 23, 24 తేదీల్లో విశాఖపట్నంలో జాతీయ స్థాయి 'పీసా మహో త్సవ్-2025'ను నిర్వహించనున్నట్లు కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక గ్రాండ్ బే హోటల్ లో జరిగిన ప్రాథమిక సమీక్ష సమావేశంలో కేంద్ర-రాష్ట్ర అధికారుల సమితి వేదికలు, నిర్వహణ, లాజి స్టిక్స్ తదితర అంశాలపై చర్చించింది. జిల్లా కలె క్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, జడ్పీ సీఈవో, డీపీవో, క్రీడా శాఖ, సమాచార-పౌర సంబం ధాల శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. అధికారులన్నీ సమన్వయంతో పనిచేసి పీసా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ముక్తా శేఖర్, కృష్ణతేజ సూచించారు.

పోర్టు స్టేడియంలో ప్రధాన కార్యక్రమం 23న ఆర్కే బీచ్ నుంచి 10 కే మారథాన్

మహోత్సవం రెండు రోజులపాటు జరుగుతుం దని, దాదాపు 10 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు, కళాకారులు పాల్గొనబోతున్నారని అధికారులు వెల్లడించారు. ఖేలో ఇండియా ఆధ్వర్యంలో పది మహిళా, పది పురుష జట్లు కబడ్డీ టోర్నమెం ట్‌లో పోటీపడనున్నాయి. అదనంగా పలు క్రీడా పోటీలు కూడా నిర్వహించబడతాయి. ప్రధాన కార్యక్రమ వేదికగా పోర్టు స్టేడియాన్ని నిర్ణయిం చగా, ఇండోర్-ఔట్‌డోర్ స్టేడియాల్లో వివిధ ఈవెంట్లు కొనసాగనున్నాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 23 లేదా 24 తేదీల్లో హాజరవుతారని కృష్ణతేజ చెప్పారు. 23వ తేదీ ఉదయం 6 గంటలకు ఆర్కే బీచ్ నుంచి 10 కిలోమీటర్ల మారథాన్ ప్రారంభం కానుంది. క్రీడా పోటీలు 22వ తేదీ నుంచే ప్రారంభమవుతాయి.

24న గ్రామ స్వరాజ్య వర్క్‌షాప్‌లు ఈ బుక్ ఆవిష్కరణ

మహోత్సవం రెండో రోజు గ్రామ స్వరాజ్య అంశాలపై వర్క్‌షాప్‌లు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగను న్నాయి. అదే రోజు పీసా సంబంధిత ఈ-బుక్ ను కూడా ఆవిష్కరించనున్నారు. మహోత్సవా నికి తగిన బ్రాండింగ్, ప్రచారం చేపట్టాలని ము క్తా శేఖర్, కృష్ణతేజలు సూచించారు. మారథాన్ లో పాల్గొనే వారికి ప్రత్యేక టీ షర్టులు అందిం చాలని, నగరవ్యాప్తంగా హోర్డింగులు, ఎలక్ట్రా నిక్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఈవెం ట్ నిర్వాహకులకు ఆదేశించారు.

# చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక శుక్రవారం పూజలు 600 మందికి అన్నసంతర్పణ





**బిమిలి, పెన్ పవర్, నవంబర్ 28. :** మధురవాడ, చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ విశ్వావ సు నామ సంవత్సరం, హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్లపక్ష అష్టమి శుక్రవారం సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ఉదయం మొదట అమ్మవారికి నిత్యార్చనలతో పాటు కుంకుమార్చన, పుష్పార్చనలను ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మలు నిర్వహించారు. అనంతరం కర్పూరహారతి, నీరాజన మంత్రపుష్పాలతో అమ్మవారిని మహిమాన్వితం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం వేళ అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించిన అనంతరం కర్పూర హారతితో ముగింపు ఘంటికలు మోగగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం తీసుకుని ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి విగ్రహం వద్ద దీపారాధనలు నిర్వహించారు. ఉదయం ధర్మ పురి కాలనీ వాస్తవ్యులు శ్రీనివాసరావు రాజే శ్వరి దంపతులు పులిహోర ప్రసాదాన్ని భక్తుల కు పంపిణీ చేశారు. మధ్యాహ్నం స్వాములు, భవానీలు, పేద భక్తులకు అన్నసంతర్పణగా సుమారు 600 మందికి భోజన వితరణ మధురవాడ వాస్తవ్యులు శ్రీనివాస్-కృష్ణమణి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అన్నదానం ఏర్పాటు చేసిన శ్రీనివాస్ దంపతులు, అయ్యప్ప పీఠం గురుస్వామి పిళ్లా వెంకటరమణ, ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ పిళ్లా మోహన్ శివకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతిన శివ, కమిటీ సభ్యులు పోతిన పైడిరాజు, పోట్నూరి హరికృష్ణ, పిళ్లా రమణ, కేశనకుర్తి అప్పారావు, గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, పి. వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పోతిన రాంబాబు, నాగోతి అప్పారావు, సుందర శ్రీను, ఆలయ సేవకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# నూతన గృహాలు మంజూరు కొరకు జియో ట్యాగింగ్ తప్పనిసరి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నూతన గృహాల మంజూరు కొరకు అర్హత కలిగిన గృహ లబ్ధిదారులు జియో ట్యాగింగ్ చేపట్టడం తప్పనిసరిగా ఉందని రింతాడ పంచాయతీ కూటమి నాయకులు తెలిపారు. ఈ ప్రక్రియను గృహ నిర్మాణ శాఖ అధికారులు మరియు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అధికారుల ఆధ్వర్యంలో నూతన మంజూరు గృహాల కోసం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా, రింతాడ పంచాయతీ జనసేన కోశాధికారి సాగిన బ్రహ్మాజీ పడాల్, తెదేపా నాయకులు మరియు పిసా కమిటీ అధ్యక్షులు సాగిన భీమేశ్వర్ పడాల్ పంచాయతీ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ విఆర్ఓ అశోక్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన విశాఖ ఎంపీ శ్రీ భరత్



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 28:** తూర్పు నియోజకవర్గం 11వ వార్డు ఆరిలోవ టి ఐ సి పాయింట్ ప్రాంతానికి చెందిన సబ్బిశెట్టి అనూష పుట్టుకతో మూగ చెవిడి బాధితురాలు. ఆమె తల్లిదండ్రులు ఆమెను చాలా ఆసుపత్రులకి చూపించగా వినికిడి కోసం మిషను పెట్టాలని డాక్టర్లు తెలిపారు. వీరి ఆర్థిక పరిస్థితి సరిలేని కారణంగా విశాఖ ఎంపీ కార్యాలయంలో సంప్రదించారు. వారు ముఖ్యమంత్రి సహాయనిధి కోరగా "ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయడం జరిగిందని శుక్రవారం చెక్కను ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ ఆయన ఆమె తల్లిదండ్రులు, 11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు సమక్షంలో వారికి చెక్కును అందజేశారు.

# అణగారిన వర్గాల అగ్రగామి -మహాత్మా జ్యోతిరావు పూలేకు జిల్లా కలెక్టర్ నివాళి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28 :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భం గా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఘనంగా నివాళు లర్పించారు. శుక్రవారం నౌరోజీ రోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాల అర్పించి ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అపార మని, ముఖ్యంగా మహిళా విద్య, సమాన హక్కుల కోసం ఆయన పోరాటం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయిందని పేర్కొ న్నారు. సమానత్వం, విద్య, మానవ హక్కుల కోసం ఆయన చూపిన మార్గం అందరికీ శాశ్వత స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి, పలువురు అధికారులు, ప్రజా సం ఘాల ప్రతినిధులు పాల్గొని పూలేకు నివాళుల ర్పించారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన చింతపల్లి యూనిట్ పంచాయతీ రాజ్ మినీస్టీరియల్ నూతన కమిటీ

* అధ్యక్షునిగా ఎస్.జె.జె ఇమ్మానియేల్





**గూడెం కొత్తవీధి /చింతపల్లి,పెన్ పవర్,నవంబర్ 28:** చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏపీ పంచాయతీ రాజ్ మినీస్టీరియల్ ఉద్యోగుల సంఘం చింతపల్లి యూనిట్ ఎన్నికలు ఘనంగా జరిగాయి. చింతపల్లి, గూడెం కొత్త వీధి మండలాలకు చెందిన మినీస్టీరియల్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్నికలను విజయవంతం చేశారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్.వి. నాగరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల్లో అన్ని పదవులకూ ఏకగ్రీవంగా అభ్యర్థులను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎస్.జె.జె. ఇమ్మానియేల్ (పరిపాలన అధికారి, గూడెం కొత్త వీధి ఎంపీడీవో కార్యాలయం), ఉపాధ్యక్షుడుగా ఎం.పాండురంగ (పరిపాలన అధికారి,చింతపల్లి ఎంపీడీవో కార్యాలయం), సెక్రటరీగా జి.ఎన్.వి.ఎస్.ఎన్. పడాల్,జాయింట్ సెక్రటరీగా కె. పావని.కోశాధికారిగా వి. లక్ష్మణరావు,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా టి. వెంకటలక్ష్మి, ఎన్. శేషగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన కమిటీకి ఉమ్మడి విశాఖ జిల్లా ప్రెసిడెంట్ ఎస్. సత్తిబాబు, జీకేవీధి ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు, చింతపల్లి ఎంపీడీవో సీతామహాలక్ష్మి అభినందనలు తెలిపారు. ఉద్యోగుల ఐక్యత, సంక్షేమం దిశగా నూతన కమిటీ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ఎచ్చర్ల ఎమ్మెల్యే పి. ఈశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన మండల బిజెపి అధ్యక్షులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 28:** ఉత్తరాంధ్ర జోనల్ సమావేశం సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే పి. ఈశ్వరరావును గూడెం కొత్త వీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాల బీజేపీ పార్టీ అధ్యక్షులు కాకూరు శేఖర్, సాగిన బాలకృష్ణ, సంపరి శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు టీవీఎన్ మాధవ్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు నాయకులు తెలిపారు. పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి చెందడానికి, స్థానిక సంస్థల్లో బలం పెంపొందించుకోవడానికి చేపట్టాల్సిన వ్యూహాలపై రాష్ట్ర అధ్యక్షులు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారని గూడెం కొత్త వీధి బీజేపీ అధ్యక్షులు కాకూరు శేఖర్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జోనల్ సమావేశంలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ముఖ్య వక్తలుగా పాల్గొన్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు.

# మంత్రి సంధ్యారాణిని వెంటనే బర్తరఫ్ చేయాలి

* మాజీ ఎమ్మెల్యే కొట్టుగుళ్లి భాగ్యలక్ష్మి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28 :**
మంత్రిసభ్యురాలు సంధ్యారాణి అనధికారిక పీఏ సతీష్ ఒక మహిళా ఉద్యోగిని అసభ్యకరం గా వేధించిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే కొట్టుగు ళ్లి భాగ్యలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ వైయస్సార్సీపీ కార్యాలయంలో మాట్లా డిన ఆమె పీఏ సతీష్‌ను వెంటనే అరెస్టు చే యాలని, సంధ్యారాణిని పదవి నుంచి తొలగిం చాలని డిమాండ్ చేశారు. భాగ్యలక్ష్మి మాట్లాడు తూ కూటమి పాలనలో మహిళల భద్రత పూర్తిగా శూన్యమైందని, అధికార పార్టీ నేతల దాడులు, వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయని విమర్శించారు. అనకాపల్లి, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లాల్లో జరిగిన మహిళలపై అఘాయిత్యాలను వివరించి, ప్రభుత్వం, హోం మంత్రి అనిత పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.

గిరిజన శాఖ మంత్రిగా సంధ్యారాణి స్పందన శూన్యమైందని, కలుషిత నీరు, కలుషిత ఆహారంతో బాలికలు ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోలేదని ఆమె దుయ్యబట్టారు. యస్.జగన్ హయాంలో మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన దిశ యాప్‌ను కూటమి ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు. బాధిత మహి ళకు న్యాయం జరగాలి. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు, అని భాగ్యలక్ష్మి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జల్లపల్లి సుభద్ర, మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి పాల్గొన్నారు.

# రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మెన్ డా. లక్ష్మయ్య వాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**. నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ %డ% ఫెడరేషన్ వైస్ ఛైర్మెన్ డా. పరిశిక. అప్పన్నబాబు**



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 28**:గత ఐదు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లె ప్రాంతాలలో పాడి అధారిత ప్రజలకు అందుబాటులో ఉంటూ మూగ జీవాల సేవకులు గా ఉన్న పారా వెటర్నరీ సిబ్బంది వెటర్నరీ అనే పదం ఉపయోగించకూడదన్న ఏపీ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డా. లక్ష్మయ్య వాఖ్యలు ఉప సంహరించుకోవాలని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ %డ% ఫెడరేషన్ వైస్ చైర్మన్ డా. పరిశిక. అప్పన్నబాబు కోరారు. గత ఐదు దశాబ్దాలు గా ఇటు రైతులకు, అటు పై స్థాయి అధికారులకు అందుబాటులో ఉంటూ రాష్ట్రము లో పశుసంవర్ధక శాఖ ఖ్యాతి లో పారా వెటర్నరీ సిబ్బంది పాత్ర ఎంతందో ఆఫీస్ సభార్డినేట్ నుండి సంచాలకుల వారి వరకూ తెలిసినదేనని, 2019 లో పంచాయత్ రాజ్ శాఖ ద్వారా పశుసంవర్ధక శాఖ సహాయకులు నియామకం ముందు నుండి అంటే ఐదు దశాబ్దాలుగా పశు సంపద రోగాల బారిన పడకుండా సీజనల్ వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం, వ్యాధి వచ్చిన పశువులకు ప్రాధమిక చికిత్స, మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం లో పారా సిబ్బంది పాత్రను గుర్తించంకుండా ఎంతో కష్టపడి సాధించుకున్న పారా వెటర్నరీ కౌన్సిల్ లో లోపాలున్నాయి అసలు ఐదు సంవత్సరాల పశువైద్య విద్య నభ్యసించకుండా వెటర్నరీ అనే పదం వాడకూడదన్న డా. లక్ష్మయ్య వ్యాఖ్యలను ఖండించారు. ఆరోగ్యశాఖ లో ఉండే డాక్టర్ క్రింద పని చేసే ఉద్యోగులను పారా మెడికల్ సిబ్బంది అని అంటారు లేదా వారిని మెడికల్ %డ% హెల్త్ డిపార్ట్మెంట్ అని అంటారు మరి వారు తమ క్రింది స్థాయి ఉద్యోగులను మెడికల్ అనే పదం ఉండకూడని ఎప్పుడు అనలేదే? వారి శాఖలో ఎం పి హెచ్ ఎ గా పదవ తరగతి విద్యార్హత తో విధులలో చేరిన వ్యక్తి పదోన్నతుల ద్వారా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా గెజిటెడ్ స్థాయి ఉద్యోగి గా పదవీ విరమణ చేస్తున్నారని, వారికి వారి శాఖ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పై స్థాయి సిబ్బంది సహాయ సహకారాలు అందిస్తూ ఒక కుటుంబ సభ్యులు మాదిరిగా ముందుకు సాగుతారని అలాంటిది మన శాఖ లో ఈ విధంగా పై స్థాయి అధికారులు క్రింది స్థాయి సిబ్బంది పై ఆధిపత్యం కోసం పశుసంవర్ధ శాఖ ప్రగతిని నీరుగారిస్తున్నారని ఇది రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మెన్ తెలుసుకోవాలని హితవు పలికారు. కాగా 1984 వెటర్నరీ కౌన్సిల్ ప్రారంభమైతే 1952 నుండే పశుసంవర్ధక శాఖ లో ఉండే ఆఫీస్ సభార్డినేట్ క్యాడర్ తప్పా మిగతా ఉద్యోగులందరినీ అకౌంటెంట్ జనరల్ ఆఫ్ ఇండియా (ఖజానాశాఖ ) వారు కామన్ వెటర్నరీ డిపార్ట్మెంట్ గా గుర్తించడం జరిగిందని ,ఇకపోతే పారా వెటర్నరీ కౌన్సిల్ సిబ్బంది యొక్క ఉద్యోగ చట్ట బద్దత, విధుల నిర్వహణ, కోసమేగానీ పై స్థాయి అధికారులతో సమాన స్థాయి మరియు హోదా కోరుకోవడం లేదని దీని వల్ల ఐ వి సి సభ్యులు లైన మీకు ఏవిదంగా ప్రతిష్టకు భంగం కల్గుతుందో తెలియజేయాలనీ ఆయన అన్నారు. మెడికల్ %డ% హెల్త్ లో ఏఎన్ఎంలు జీఎన్ఎమ్ లు శిక్షణ అనంతరం నర్సింగ్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం పద్దతి వలే మేము కూడా ఫార వెటర్నరీ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంలో తప్పేంటని అయన అన్నారు దేశంలో నే పార వెటర్నరీ కౌన్సిల్ సాధించిన రెండవ రాష్ట్రము గా ఎన్ని అవాంతరాలు ఎదురైన రిజిస్ట్రేషన్ పక్రియ ప్రారంభ మయ్యే వరకూ విశ్రమించేది లేదేని అయన అన్నారు.

# ఎమ్మెల్యేకు పంచాయితీ కమిటీలా జాబితా,కోటి సంతకాలు కరపత్రాలు అందజేత!

* జీకే వీధి మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 29 :**అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు,పాడేరు శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజుకు శుక్రవారం జీకే వీధి మండలంలోగల వివిధ పంచాయితీల కమిటీ లిస్ట్ మరియు కోటి సంతకాలు సేకరణ కరపత్రాలు గూడెం కొత్త వీధి మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వచ్చే నెల 5న జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు నిరసనగా నిర్వహించనున్న ర్యాలీ విజయవంతం చేయడానికి సూచనలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో జీకే వీధి మండలం అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఉపాధ్యక్షుడు రీమల బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు,ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, సోషల్ మీడియా సలహాదారు చల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థపై అవాంఛిత రాద్ధాంతం సహించం

* వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28 :**రాష్ట్రంలో విద్యా రంగంలో జరుగుతున్న సంస్క రణలను అడ్డుకునే ప్రయత్నాలు, విద్యార్థుల పేరుతో అవాంఛిత రాద్ధాంతం చేయడం ఏ మాత్రం సహించబోమని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరిగిందని, దీనికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అపారమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన మార్పులను నిరంతరంగా అమలుచేస్తున్నారని తెలిపారు.

వైఎస్ఆర్సీపీ నాటకాలతో విద్యా ర్థులు మోసపోవద్దని సూచన

వైఎస్ఆర్సీపీ నేతలు విద్యార్థి సమస్యల పేరుతో రోడ్లెక్కి చేస్తున్న కార్యక్రమాలు నాటకమని, అ లాంటి వాటిలో విద్యార్థి సంఘాలు జారిపోకూడ దని ప్రణవ్ గోపాల్ పిలుపునిచ్చారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంస్కరణలు, సంక్షే మాన్ని చూసి ఓర్వలేక వైఎస్ఆర్సీపీ అనవసర రాద్ధాంతాలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి పాల నలో విద్యా రంగం దారుణంవైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల సమస్యలను పట్టించుకోలేదని, ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలను పేరుకుపోయేలా చేశారని, జీవో సంఖ్య 77 ద్వారా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందని ప్రణవ్ గోపాల్ మండిపడ్డారు.లోకేష్ నేతృత్వంలో విద్యార్థుల సమస్యలకు శీఘ్ర పరిష్కారాలు కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార మార్గాలను అమలుచేస్తున్నారని పేర్కొన్నారు.

విద్యా వ్యవస్థను దెబ్బతీసిన వారు విద్యార్థుల ముసుగులో ఆందోళనలు చేయడం హాస్యాస్ప దమని, నిజంగా ధైర్యం ఉంటే జగన్ ఇంటి వద్ద, వైఎస్ఆర్సీపీ నేతల ఇళ్ల వద్దే ఆందోళన చేయా లని సవాలు విసిరారు.విద్యార్థుల ముసుగులో ధర్నాలు చేస్తూ రాద్ధాంతానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.

# దక్షిణ వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో మాజీ మంత్రి కన్నబాబు-వాసుపల్లి గణేష్ కుమార్ ఆత్మీయ భేటీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28** :వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ను మాజీ మంత్రి కురసాల కన్నబాబు శుక్రవారం ఆత్మీయంగా కలుసుకున్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న కన్నబాబును వాసు పల్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లో నిలబెట్టేందుకు కన్నబాబు అందించిన సేవలు అభినందనీయమని వాసుపల్లి పేర్కొ న్నారు. ఆయనలాంటి ప్రజానాయకుల నాయ కత్వంలో వైఎస్ఆర్సీపీ తిరిగి అధికారంలోకి రాక తప్పదని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్ చెన్నా జానకిరా మ్, 41వ వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు ర్యాయి డేవిడ్ రాజు, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు, స్టేట్ మేధావుల విభాగం సెక్రటరీ ఈతలపాక విజయ్, ఆకుల శ్యామ్, చోడిపిల్లి శివ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా పూలే చూపిన సమానతా మార్గం వైఎస్ఆర్సిపి సంకల్పం వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28** :అణగారిన వర్గాల సాధికారతకు జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయా లను కొనసాగించడం వైఎస్ఆర్సిపి బాధ్యతగా భావిస్తుందని పార్టీ దక్షిణ నియోజకవర్గ సమ న్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాసుపల్లి గణేష్ కుమార్ పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులుర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ గణేష్ కుమార్ అన్నారు:

మహాత్మా అనే బిరుదు భారత చరిత్రలో గాంధీ జీకి, పూలే కి మాత్రమే లభించింది. మహిళలు గడప దాటని కాలంలో సావిత్రిబాయి పూలేను ముందుంచి అమ్మాయిల చదువు కోసం పోరా డటం పూలే దంపతుల మహోన్నతతకు నిదర్శ నం. చదువు లేకపోవడం వల్లే బడుగు వర్గాలు వివక్షకు, దోపిడీకి గురయ్యారని ప్రజలకు అర్థం చేసుకుని చెప్పిన గొప్ప సంస్కరణ వాది పూలే.” అణచివేతకు గురైన కులాల హక్కుల కోసం మాత్రమే కాదు, ఆధిపత్య వర్గాల వితంతువుల పునర్వివాహాల కోసం కూడా పూలే పోరాడార న్నారు. అలాంటి మహనీయుని త్యాగాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్, 41వ వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్, బిపిన్ జైన్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి ద్రోహం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి






**విశాఖ తూర్పు,,పెన్ పవర్, నవంబరు 28:**విశాఖ జిల్లా ఏఐటియుసి విస్తృత సమావేశం కామ్రేడ్. ఎం మన్మధరావు అధ్యక్షతన శుక్రవారం పౌర గ్రంథాలయం లో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కేంద్రం నుండి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య, జాతీయ హాజరై ప్రసంగిస్తూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను యజమానులకు తాకట్టు పెట్టే విధంగా కార్మికు వర్గానికి ద్రోహం చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చారని వీటిని పోరాటాల ద్వారా తిప్పుకొట్టాలని కార్మికు వర్గానికి పిలుపునిస్తూ, విశాఖ ఉక్కు కర్మాగారం పబ్లిక్ రంగ సంస్థగా కొనసాగించడానికి కార్మికుల ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేయాలని అన్నారు. అశేష త్యాగాలతో ప్రాణాలు అర్పించి పోరాటాలు చేసి సాధించిన 29 చట్టాలు ను తిరిగి అమలు జరిగే వరకు దీర్ఘకాలిక ఉద్యమానికి ఏఐటీయూసీ శ్రేణులు సిద్ధం కావాలని, అసంఘటిత రంగ కార్మికులు మరియు స్కీమ్ వర్కర్స్ యొక్క సమస్యలపై నిరంతర పోరాటం నిర్వహించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి ఆదినారాయణ, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జే అచ్యుతరావు, రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే రహిమాన్, ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో తాసిల్దార్ పాల్గొన్నారు.






**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 28.పెన్ పవర్.** దోమల వ్యాప్తిని నివారిద్దాం మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. గుమ్మలక్ష్మీపురం మండలం లోగల మూడు పంచాయితీలు,లక్కగూడ,కొండవాడ,లుంబేస్ గ్రామాలనులలో నిర్వహించిన డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల తాసిల్దార్,ఎన్ శేఖర్ ప్రత్యేక అధికారిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామం చుట్టుప్రక్కల పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఎక్కువగా ప్లాస్టిక్ వస్తువులను వాడ రాదని ప్రకృతికి హానికరించే ఏ వస్తువులు కూడా ఉపయోగించరాదని ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిదన్ని అన్నారు.అనంతరం కొండవాడ ఎస్,బ్ల్యూ,పీ,సి షెడ్ ని తాసిల్దార్ పరిశీలించి తడిచెత్త పొడిచెత్త వేరుచేసే పద్ధతిని గ్రీన్ అంబాసిడర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈలాంటి కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు గ్రామస్తులందరూ,సహకరించాలని ఆయన సూచించారు.ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ కళావతి,పద్మావతి.మరియు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకల్లో వైఎస్ఆర్సీపీ నేతల అంకిత భావం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28 :**మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భం గా విశాఖపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్న బాబు ప్రధాన అతిథిగా పాల్గొని మహాత్మా పూలే సమాజ సేవా విలువలను ప్రతి నాయకు డు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహిళా శక్తి, విద్య, సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన పోరాటం ఈరోజు కూడా సమాజానికి దారి చూపుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షులు, విశా ఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నగర సమన్వయకర్తలు, మాజీ మేయర్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర%–%జిల్లా స్థాయి వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జీవీఎంసీ కార్పొరేటర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మాజీ డైరెక్టర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షు రాలు పేడాడ రమణికుమారి కూడా పూలే పాదసేవలను స్మరించి నివాళులు అర్పించారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన 69వ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు.





పోటీలను ప్రారంభించిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు.

**లంకెలపాలెం: పెన్ పవర్ : నవంబర్ 28:** జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో లారస్ ల్యాబ్స్ సహకారంతో మూడు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాల బాలికల ఖో ఖో ఛాంపియన్‌షిప్ అండర్ 14 పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాల బాలికలు పాల్గొనే ఈ క్రీడా పోటీలను ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు పోడవు ఉండే జాతీయ త్రివర్ణ పతాకాన్ని క్రీడాకారులు ర్యాలీగా ప్రదర్శించారు. జాతీయ జెండా ర్యాలీని అతిథులు జండా ఊపి ప్రారంభించారు. లంకెలపాలెం జంక్షన్ మీదుగా పోటీలలో పాల్గొనే విద్యార్థులు జాతీయ పతాకాన్ని ఊరేగింపుగా ర్యాలీగా చేస్తూ ప్రదర్శించారు. జాతీయ ఐక్యత భావాన్ని కలిగించే విధంగా దారి పొడవునా నినాదాలు చేశారు. బాణాసంచా పెద్ద ఎత్తున కాల్చుతూ విద్యార్థులు డప్పు వాయిద్యాలతో ర్యాలీగా వెళుతూ క్రీడా స్ఫూర్తిని నెలకొల్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, జిల్లా విద్యాశాఖ అధికారి సంయుక్తంగా రిబ్బన్ కత్తిరించి క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ప్రశాంత, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. క్రీడల వల్ల సంతోషం. ఆనందం, ఆరోగ్యం, స్ఫూర్తి, స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడతాయన్నారు. ఈ క్రీడా పోటీలకు ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ ఫార్మా సంస్థ లారస్ ల్యాబ్స్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు , క్రీడల అభివృద్ధికి లారస్ ల్యాబ్స్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పూజారి శైలజ, ఉప విద్యాశాఖాధికారి పి. అప్పారావు, 79 వ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, కమిటీ చైర్మన్ గుర్రం అప్పలరాజు, ఎంఈఓ దివాకర్రావు, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగం శ్రీధర్ రెడ్డి, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, క్లస్టర్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శులు టి. నాగేశ్వరరావు, కేఎం నాయుడు, పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు గోపీనాథ్, పెద్ది నాయుడు, గ్రౌండ్ ఇంచార్జ్ ఎం.వి నాగేశ్వర రావు, లక్ష్మి, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు, ఆయా పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## అడుగు దూరంలో దక్షిణ కోస్తా కొత్త రైల్వే జోన్




**విశాఖ పెన్ పవర్ నవంబర్ 28:** సుమారు నాలుగు దశాబ్దాల పోరాట ఫలితంగా సాకారం అయిన దక్షిణ కోస్తా కొత్త రైల్వే జోను కార్యాచరణ కి ఒకే ఒక్క అడుగు దూరంలో ఆగిపోయింది. దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ,

పూర్తి శాంతియుత పద్ధతుల్లో కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులు, వార్త పత్రికలు అవిశ్రాంతంగా చేసిన పోరాట ఫలం దక్షిణ కోస్తా రైల్వే. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అనుగుణంగా ప్రకటించాక, గత దశాబ్దకాలంగా అనేక బాలారిష్టాలు దాటుకుని కుంటుకుంటూ వస్తున్న కొత్త జోన్ ప్రారంభానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కొత్త ఊపిరులు ఊదింది. ప్రధాన మంత్రి వర్యులు శ్రీ నరేంద్రమోదీ గారు కొత్త జోనల్ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసి ఏడాది పూర్తి కావస్తోంది.

"అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు" అన్నీ లాంఛనాలు పూర్తి అయినా కేవలం కటాఫ్ డేట్ ఇంకా గెజిట్ నోటిఫికేషన్ కోసం దక్షిణ కోస్తా రైల్వే 'ఔటర్' లో నిలబడి పోయిందని సీనియర్ రైల్వే జాతీయ కార్మిక నాయకులు

దక్షిణ కోస్తా రైల్వే జోన్ పోరాట సాధన సమితి వ్యవస్థాపక కన్వీనర్ జనసేన గాంధీ అన్నారు కొత్త జీఎం , ఇతర విభాగాధిపతుల నియామకాలు జరిగిపోయాయి. ముడసర్లోవ లో కార్యాలయ, గృహావసతి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కు సంబంధించిన నిర్మాణ పనులు మొదలయ్యాయి. సాక్షాత్తు జీఎం గారు కూర్చుని పని చేయడానికి తగిన కార్యాలయం , సిబ్బంది ఇంకా సమకూరలేదు.

వి ఆర్ ఎం డి ఏ డెక్ భవనం లో కొత్త జోనల్ కార్యాలయం కోసం తీసుకున్న రెండు అంతస్తులలో ఒక అంతస్తు పూర్తిగా సిద్ధం అయినా ప్రారంభోత్సవానికి ఇంకా నోచుకోలేదు. ఇక రెండో అంతస్తు కూడా చాలావరకు సిద్ధం అయ్యింది.

గతంలో రైల్వే జోన్లు 9 నుంచి 16 కి పెరిగినప్పుడు ఎప్పుడూ ఇంత 'ఇండెఫినెట్ లేట్' జరగలేదు. గడ్డి పరక కూడా అందుబాటులో లేకపోయినా, కనీసం రైలు పట్టా కనుచూపు మేరలో లేకపోయినా ప్రజాప్రతినిధుల ఒత్తిడి తో ఆఘమేఘాల మీద బుల్లెట్ ట్రైన్ వేగంతో కొత్త జోన్లు కార్యకలాపాలు ప్రారంభించాయి.

ఎన్డీయే కూటమి ప్రభుత్వం కొత్త రైల్వే జోన్ పనులు తిరిగి పట్టాలు ఎక్కించింది. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, కేంద్ర మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, విశాఖపట్నం లోకసభ సభ్యులు శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ గారు ఇంకా ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులు అందరు ప్రత్యేక శ్రద్ధతో వాల్తేర్ డివిజన్ ని కాపాడటమే కాక, జోనల్ కార్యాలయం స్థల సేకరణ సమస్య ని యుద్ధప్రాతిపదికన పరిష్కరించారు. అయితే ఈ రైల్వే జోనల్ సాధన పోరాట ఉద్యమం అప్పుడే ముగిసినట్టు కాదు. రైల్వే శాఖలో అనేక నియమ నిబంధనలు, విధివిధానాలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంటుంది.

కొత్త జోన్ ప్రారంభ తేదీని నిర్ణయిస్తూ గెజిట్ నోటిఫికేషన్ అధికారికంగా రైల్వే మంత్రిత్వశాఖ విడుదల చేస్తే కానీ కీలక ఘట్టం ఒక కొలిక్కి రాదు.

ఆపై సరిహద్దుల పునర్విభజన, సిబ్బంది సర్దుబాటు, ఆస్తుల పంపకాలు, మౌలిక సదుపాయాల నిర్మాణాల కోసం కనీసం మరో రెండు, మూడేళ్లు పడుతుంది.

పార్లమెంటు సమావేశాలకు సమయం దగ్గర పడుతుంది. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులే కాక ఆంధ్రప్రదేశ్ ప్రజా ప్రతినిధులు అందరూ ఏకతాటిపై నిలిచి , రాష్ట్రానికి తలమానికమై గేమ్ ఛేంజర్ గా నిలవనున్న దక్షిణ కోస్తా రైల్వేకి గెజిట్ నోటిఫికేషన్ అనే 'గ్రీన్ సిగ్నల్' ఇప్పించాలి. తద్వారా వేల కోట్ల రూపాయల రైల్వే పరమైన అభివృద్ధి పనులకు ' గ్రీన్ ఛానల్ 'ఇచ్చినట్టు అవుతుంది.

వచ్చే ఆంగ్ల సంవత్సరాది కి కొత్త రైల్వే జోను అన్ని రెడ్ సిగ్నల్స్ దాటుకుని గమ్యం చేరుకోవాలని అందరి చిరకాల వాంఛ. ధన్యవాదాలు

## కూటమి ప్రభుత్వంతోనే సమస్యలు పరిష్కారం






**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 28 పెన్ పవర్.** ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %ం%కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిఅన్నారు.శుక్రవారం నాడు ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వినతులను స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.రహదారులు వేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థికసాయం అందించాలని,ఇళ్ళు స్థలాలు, పోడు పట్టాలు, తదితర సమస్యలపై ప్రజలు వినతులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చిన వినతులపై సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులు కూడా సహకరించాలని సూచించారు.కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి,సోంద్రకోన సర్పంచ్ పత్తిక ముసురు,మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు,ఎంపిడిఒ లక్ష్మి,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసుపల్లి గణేష్ కుమార్ మానవతా హస్తం



నోటి క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28 :** దక్షిణ నియోజకవర్గంలో పేదలకు అండగా నిలిచే వైఎస్సార్సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి తన మానవతా గుణాన్ని చాటుకున్నారు. జీవీఎంసీ 27వ వార్డు, కుప్పిల వారి వీధికి చెందిన కలింగ కుల పొరుడు నాను పాత్రుని శ్రీనివాసరావు నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వాసుపల్లి, ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. 27వ వార్డు అధ్యక్షుడు సర్వేశ్వర్ రెడ్డి ద్వారా కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న గణ??? కుమార్, వారి వైద్య ఖర్చులకు సొంత నిధులతో రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అవసరమైన సందర్భాల్లో ఎల్లప్పుడూ తమ అండ ఉండబోతుందని హామీ ఇచ్చారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందకపోవడం బాధాకరమని వాసుపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. దక్షిణ నియోజకవర్గంలో ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు ముందు గా గుర్తొచ్చే వ్యక్తిగా తన బాధ్యతను కొనసాగి స్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 27వ వార్డు వైఎస్ఆర్సీపి నాయకులు, మహిళా నాయకులు మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్లకు మరమ్మతులు



-జనసైనికుడు సూర్యచంద్ర సేవాభావం

**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 28)** :జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర పాడైన రోడ్లను బాగు చేయించితోటి నాయకులకు ఆదర్శంగా నిలిచారు. నాతవరం మండలంలోని చెర్లోపాలెం గ్రామ మార్గంలో ఇటీవల ముంతా తుఫాన్ ప్రభావంతో రహదారి తీవ్రంగా దెబ్బతింది. రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతల కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వెళ్లే చిన్నారులు, రోగులు, ఉద్యోగస్తులు రోజువారీ ప్రయాణాల్లో అనేక కష్టాలు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్వయంగా గమనించిన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర శుక్రవారం సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా ముందుకు వచ్చారు. తన సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి చెర్లోపాలెం మార్గంలోని గండిని పూర్తిగా పూడ్చి రాకపోకలను సవ్యంగా కొనసాగేలా చేశారు. ఇదే కాకుండా చెర్లోపాలెం, జిల్లేడుపూడి, లక్ష్మీపురం, పార్వతీపురం, వెంకయ్యపాలెం వంటి గ్రామాల ప్రజలు ప్రతిరోజూ ఉపయోగించే మార్గంలో ఉన్న గుంతలను కూడా పూడ్చించి స్థానిక ప్రజలకు ఊరట కలిగించారు. సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని, వెంటనే స్పందించి, ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేకుండా స్వంతంగా ముందడుగు వేసిన సూర్యచంద్ర చర్యను స్థానికులు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నాయకుడు అంటే ఇలానే ఉండాలి...? మాటలు కాదు, పనులు మాట్లాడాలి. ప్రజలకు అవసరం ఉన్నప్పుడు వెంటనే స్పందించి సహాయం చేయడం నిజమైన ప్రజా సేవ అని ప్రశంసలు కురిపించారు. సామాజిక బాధ్యతతో, ప్రజల సంక్షేమం కోసం స్వచ్ఛందంగా పనిచేయడం ద్వారా సూర్యచంద్ర రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

## దక్షిణ వైసీపీలోకి న్యాయవాదుల ప్రవాహం వాసుపల్లి సమక్షంలో చేరికలు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28** :దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో పలువురు న్యాయవాదులు పార్టీ కండువా దాల్చారు. మాజీ మంత్రి కరణాల కన్నబాబు వారికి కండువాలు వేసి పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని ఆహ్వానించారు. 32వ డివిజన్ అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడి న వాసుపల్లి గణేష్ కుమార్ కూటమి ప్రభుత్వం పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సూపర్ సిక్స్ హామీలు అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి కారణంగా వైసీపీకి కొత్త చేరికలు భారీగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల నమ్మకమే ఈ చేరికల అసలు కారణమన్నారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన నవరత్నాలు ప్రజా జీవితాలను మార్చాయని, వాటిని ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని తెలిపారు. 50 ఏళ్లకే పెన్షన్, మహిళలకు 18 వేల సాయం, నిరుద్యోగ యువతకు భృతి వంటి కీలక హామీలను కూటమి ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందని వాసుపల్లి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 41వ వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సీలేరు ఏఎస్ఐ అనారోగ్యంతో మృతిబీ తోటి ఉద్యోగుల్లో తీవ్ర శోకం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బుజ్జి అనారోగ్యంతో చికిత్స పొందుతూ నర్సీపట్నం ఆసుపత్రిలో మృతి చెందారు, అని ఎస్సై యాసీన్ తెలిపారు. గతంలో కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో పని చేసిన ఆయన, ఇటీవల ప్రమోషన్ తర్వాత సీలేరు పోలీస్ స్టేషన్‌కి బదిలీ అయ్యారు. గత నెల రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఆయన జీవితాన్ని వీడారు. ఆయనకు భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిన్నటి వరకు సీలేరు పోలీస్ స్టేషన్లో తోటి ఉద్యోగులతో సరదాగా గడిపిన ఆయన, ఒక్కసారిగా మృతి చెందడంతో ఉద్యోగులు తీవ్ర శోకానికి గురయ్యారు. కానిస్టేబుల్‌గా ఉన్నప్పుడు సీలేరు పోలీస్ స్టేషన్లో నాలుగేళ్లుగా పనిచేసిన ఆయనతో బంధం ఉన్న ఉద్యోగులు, స్థానికులు దుఃఖాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటన స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో కూడా విస్తృతంగా చర్చనీయాంశం అయ్యింది.

# 36వ వార్డులో మాసిపోగు రాజు జన్మదిన వేడుకలు





సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28 :** దక్షిణ నియోజకవర్గంలోని 36వ వార్డులో జనసేన పార్టీ నాయకుడు మాసిపోగు రాజు జన్మదిన వేడుకలు ఉత్సాహంగా జరిగా యి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, అభిమానులు నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సన్మానించి రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సముదాయ సమస్య లను పరిష్కరించడంలో ముందుండే మాసి పోగు రాజు ప్రజా సేవలో ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటారని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇలాంటి ఎన్నో జన్మదినాలు జరుపుకోవాలని, ప్రజా సేవను మరింత విస్తరించాలని సూచించారు.

జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక కార్పొ రేటర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే చేతులమీదుగా పలువురికి ట్రక్కుర్లు, చిన్న వ్యాపారులకు అవస రమైన బల్లలు పంపిణీ చేయడం జరిగింది. ప్రజల ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలకు హాజరైన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, జనసేన కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 28:** దివంగత నేత జ్యోతిరావు పూలే వర్ధంతి పరిష్కరించుకొని.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర తెలంగాణ మహిళా చైర్మన్ టిడిపి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ సిటీ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల చైర్మన్, లీలా ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని లీలా ప్రశాంతి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఖండవల్లిలక్ష్మి తన స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, లీల ప్రసాద్ తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి చాట్ చెప్పాలని సంకల్పంతో ఆమె కాకినాడ నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు పెద్ద పీట వేసి,ఇన్ని అభివృద్ధి పరుస్తుంటే ఆ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అధికారంలో లేనప్పుడు ఏవిధంగా కష్టపడ్డామో, కూటమి అధికారంలోకివచ్చి ఇన్ని సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నప్పుడు మరింత ఉత్తేజంతో మహిళలను చైతన్య పరచాలని కోరారన్నారు. పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ఏ విధంగా అందరూ కలిసికట్టుగా పని చేశారో అదేవిధంగా రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం జనసేన బిజెపి అనే వైశాల్యాలు వైశమ్యాలులేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి...



**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్ 28:** స్థానిక ఎంపీపీ స్కూల్ ఆవరణలో రాష్ట్ర ఏపీసీసీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు పిసిసి డెలిగేట్ దంగేటి.సత్తిబాబు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలిత ఆయన చిత్రపటానికి దంగేటి.సత్తిబాబు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఘన నివాళులర్పించారు. దంగేటి. సత్తిబాబు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. అట్టడుగు వర్గాలకు ఎనలేని సేవలందించి సామాజికవేత్త, మహిళ అభివృద్ధికి మార్గదర్శి, స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు సి. హెచ్ వెంకటేశ్వరరావు, ఏ. గంగా భవాని, ఎస్. రత్నం, కే. చిన్నారావు, జి. చిలకలమ్మ, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

## 763 కేజీలు భారీ గంజాయి పట్టివేత







- రూ. 3.80 కోట్ల విలువైన
- ఏ ఎస్పీ నవజ్యోతి మిశ్రా

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 28 :–** చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ వర్తనపల్లి గ్రామంలో భారీగా గంజాయి పట్టుబడింది. ముందస్తు సమాచారం మేరకు పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 763 కిలోల గంజాయి (మొత్తం 25 బస్తాలు)ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 3 కోట్లు 80 లక్షల 88 వేలుగా అంచనా వేశారని అధికారులు తెలిపారు. ముందస్తు సమాచారం ఆధారంగా అన్నవరం ఎస్సై వీరబాబు, సీఐ వినోద్‌బాబు నేతృత్వంలోని పోలీసు బృందం వర్తనపల్లిలో దాడులు నిర్వహించింది. తరలించడానికి సిద్ధంగా ఉంచిన గంజాయి బస్తాలపై నిఘా ఉంచిన పోలీసులు, అక్రమ రవాణా గుంపును రంగే హస్తం పట్టుకునే ప్రయత్నంలో నిందితులు పారిపోయే ప్రయత్నం చేశారని తెలిపారు. తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఏడుగురు స్మగ్లర్లలో ఐదుగురిని అదుపులోకి తీసుకుని, ఇద్దరు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో 763 కిలోల గంజాయి పాటు ఒక బొలెరో వాహనం, నిందితుల వద్ద ఉన్న 4 మొబైల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని, పరారీలో ఉన్నవారి కోసం గాలింపు కొనసాగుతోందని చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా తెలిపారు. అక్రమ గంజాయి రవాణాపై పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని ఆమె స్పష్టం చేశారు.




**పెన్ పవర్ నవంబర్ 28 :–** అనంతగిరిమండలం టోకూరు పంచాయతీ సమస్యల పై జిల్లా కలెక్టర్ కి స్పందనలో వినతిపత్రం అందజేసిన టొకూరు సర్పంచ్ కిల్లో ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు రాయవలస నుండి చిట్టంపాడు వాటర్ ఫాల్స్ మీదుగా నందనపురం, కొత్తవలస, పులమామిడి, బలియగుడ, కొత్తవలస, తారు రోడ్లు మరియు టోకూరు పంచాయతీ పరిధి కొన్ని గ్రామాలలో సిసి రోడ్లు మంజూరు చేయాలని కలెక్టర్ స్పందనలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో మజ్జి అప్పన్న, సమర్ధి, లక్ష్మణ్, పెషా కార్యదర్శి జిలడ రవి, మిరియాల వెంకట్రావు, గౌరెలి దేవరాజు, మజ్జి అప్పలరాజు, కిల్లో చినయ, గెమ్మెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ములగాడలో 21మంది రోగులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు

కోరమాండల్ ఇంటర్నేషనల్ సౌజన్యంతో సేవలు




**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 28 :**జీవీఎంసీ పరిధిలోని ములగాడ గ్రామంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం కొన సాగుతోంది. నవంబర్ 16న ఏర్పాటు చేసిన కంటి పరీక్షల కార్యక్రమంలో సుమారు 21మం దికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తిం చగా, ఆ రోగులందరికీ శుక్రవారం వాసన్ ఐకేర్ ఆసుపత్రి ద్వారా శస్త్రచికిత్సలు చేపట్టారు.

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆదరణ తో పూర్తిగా ఉచితంగా జరుగుతున్న ఈ ఆప రేషన్లు గ్రామ ప్రజలకు భారీ ఉపశమనం కలిగిం చాయి. గ్రామంలోని పేద మరియు అవసరమైన కుటుంబాలకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరం గా మారాయని గ్రామ కమిటీ సభ్యులు తెలిపా రు.సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామ ప్రజ లకు విలువైన ఆరోగ్య సేవలు అందించిన కోరమాండల్ సంస్థ యాజమాన్యానికి ములగా డ గ్రామ కమిటీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది.

## 35వ వార్డులో మెడికల్ కాలేజీలప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం ప్రారంభం

ప్రజా విద్యను వ్యాపారంగా మార్చే ప్రభుత్వ నిర్ణయానికి గట్టి ప్రతిఘటన: వాసుపల్లి గణేష్ కుమార్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 28 :**విశాఖపట్నం, 35వ వార్డు పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ గుడి వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు అలుపున కనకరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొని ప్రజల నుండి సంతకాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం ప్రజా విద్యను వ్యాపారంగా మార్చే "చారిత్రాత్మక తప్పిదం" అని తీవ్రంగా విమర్శించారు. మెడికల్ విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారమవుతుందని పేర్కొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రజల నుంచి అనూహ్యమైన మద్దతు లభిస్తోందని తెలిపారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుతో ప్రజలతో కలిసి పోరాటం చేస్తుందని వాసుపల్లి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో 34వ వార్డు సీనియర్ నాయకులు ఎర్నమ్మ, తల్లి గుడి చైర్మన్ లండ రమణ, విశాఖ సౌత్ పబ్లిక్ వింగ్ ప్రెసిడెంట్ జీరు సూర్యనారాయణ రెడ్డి, సౌత్ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్ మల్లా బుజ్జి, వైఎస్ఆర్సిపి సిటీ వాణిజ్య విభాగ సెక్రెటరీ కొట్టియాడ గంగాధర్, సిటీ ఎంప్లాయిస్ %డ% పెన్షనర్స్ వింగ్ సెక్రెటరీ కర్రీ రాము, టి యు సి జనరల్ సెక్రెటరీ బత్తుల రాము, వార్డు వైస్ ప్రెసిడెంట్ గొరుసు నాగిరెడ్డి, జనరల్ సెక్రెటరీలు ఈశ్వర అప్పలరాజు, పిల్లి కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలాగే మహిళా విభాగం, యూత్ వింగ్, వాణిజ్య విభాగం, సోషల్ మీడియా విభాగం తదితర అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ప్రతిభావంతులైన విద్యార్థులు

- సైన్స్ పోటీల్లో విజేతలకు అభినందనలు

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 28:**

జాతీయ స్థాయి సైన్స్ పోటీలు, ఢిల్లీ ఎక్స్‌పోజర్ విజిట్, సైన్స్ డ్రామా పోటీలు, రాష్ట్ర స్థాయి డిబేట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను కలిసి తమ విజయానుభవాలు పంచుకున్నారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఢిల్లీ ఎక్స్‌పోజర్ విజిట్‌లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడితో కలిసి ఫ్లైట్లో ప్రయాణించిన నలుగురు విద్యార్థులు కే.వి. విరమణ, ఎం. నవీన్, మహమ్మద్ తమన్నా కాటూన్, ఎం. సాయిబాబులతో కలెక్టర్ మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. జాతీయ స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ఆటో రోటేటరీ సోలార్ ప్యానెల్స్‌తో వ్యవసాయ యంత్రాలకు విద్యుత్ సరఫరా చేసే ఇన్నోవేటివ్ ప్రాజెక్టును రూపొందించిన బెండపూడి జెడ్పీ పాఠశాల విద్యార్థి కంచి బలరామ శివ భూపాల్, గైడ్ టీచర్ డి.నాగజ్యోతి తో కలిసి కలెక్టర్‌కు వివరాలు అందించారు.అలాగే వారదీ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి డిబేట్ పోటీలో మొదటి స్థానం పొంది రూ.36,000 నగదు బహుమతి అందుకున్న సాంబమూర్తి నగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థులు భవ్యశ్రీ, శ్రావణ సంధ్య, ప్రకృతి, గైడ్ టీచర్ పద్మావతిని కలెక్టర్ షణ్మోహన్ అభినందించారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలో నాలుగో స్థానం సాధించిన గొల్లప్రోలు జెడ్పీ పాఠశాల విద్యార్థులు సూర్యకిరణ్, రవితేజ,లోకేష్,విశ్వాస్, గణపతి, దుర్గగణేష్, వీరదుర్గ, పద్మరాజు, చిన్న, మహీధర్ మరియు ఉత్తమ బాల నటుడు అవార్డు పొందిన సూర్యకిరణ్‌ను కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రమేష్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యం..

## జొన్నాడలో రైతన్న మీకోసం పై అవగాహన



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 28:**మండలంలోని జొన్నాడలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితి, నైపుణ్యాభివృద్ధికి శాశ్వత మార్పు తీసుకురావడం లక్ష్యంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రేలంగి సత్యనారాయణ, యాళ్ల చంద్రశేఖర్, సీఈవో ముత్యం రత్తయ్య, ఏఎంసీ సూపర్వైజర్ ఎన్ విఆర్ లక్ష్మీ,టిడిపి నేతలు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ పొరుగువారు-ఆదర్శ సమాజం' బ్రోచర్ విడుదల



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 28:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని బిలాల్ మసీద్ ఆవరణలో జమాత్ ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఆదర్శ పొరుగువారు–ఆదర్శ సమాజం' కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను మసీద్ ఇమామ్ షేక్ వలి శుక్రవారం విడుదల చేశారు. సమాజంలో పరస్పర సహకారం, స్నేహభావం, పొరుగు వారిపై మమకారం పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆదాము, గౌస్, తాసు, షరీఫ్, బాబ్జి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతమైన వ్యక్తి మాజీ సీఎం ఎన్టీఆర్ - ఎమ్మెల్యే వెంకట్రాజు







**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 28.** తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నతమైన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు కొనియాడారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారికి రాజకీయ చైతన్య కలిగించింది ఎన్టీఆర్ అన్నారు. ఆయన హయాంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్దాపురం గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయలతో నిర్మించిన బీసీ సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 20 లక్షల రూపాయలు ఎంపీ నిధులతో గ్రామస్తులు సేకరించిన 10 లక్షల రూపాయల తో ఈ భవనం నిర్మాణం గావించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెందుతున్నది అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్లాలి అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వల్ల ప్రధాన ధ్యేయం అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసి సభ్యురాలు కే లలిత, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము, పెద్దాపురం గ్రామ ప్రముఖులు కొర్లపాటి అన్నవరం, పిన్నమనేని దత్తుడు, గన్నిన మురళి, తానింకి బాబి, సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి రమేష్, గద్దె హరిబాబు, యంత్రప్రగడ మంగారావు, నందమూరి సత్యనారాయణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

* నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 28:**ప్రజలకుసంబంధించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం నాడు సీతానగరం మండలంలోని వంగలపూడి గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరి బాధ్యత అనేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ ధ్యేయమని తెలియజేశారు. గత ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పక్కన పడేసిందో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. అందరూ సంతోషంగా ఉండాలన్నదే పార్టీ అభిమతమన్నారు. ప్రజల సమస్యలను పరిశీలించే విధంగా పార్టీ ఆదేశాల ప్రకారం అందరికీ న్యాయం చేయడమే జరుగుతుందన్నారు. తమ దృష్టికి పరిష్కారం కోరుతూ వచ్చిన వారందరికీ న్యాయం చేసే విధంగా శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలున్న ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని తెలిపారు. త్వరలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో, వైద్యాధికారి ఏవికే చైతన్య, వ్యవసాయ శాఖ ఏడిఏ శశి బిందు, ఏవోగౌరీదేవి, గ్రామ సర్పంచ్ కొంచెం అన్నపూర్ణ, సొసైటీ అధ్యక్షుడు మద్దిపాటి సుజీరాజు, నీరుకొండ శివ, టిడిపి సీనియర్ నాయకుడుగద్దె వెంకటకృష్ణ చౌదరి, గద్దె శీను, సింగవరం సర్పంచ్ సంగన చిన పోశయ్య, సీతానగరం సొసైటీ చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు, తదితర కూటమి నాయకులు మండల అధికారులు పాల్గొన్నారు.

## అడపా ని దారి ఎటు..




* అఖిలపక్ష అధ్యక్షుడిగా మిగిలిపోతావా..?
* ఎంపీపీ జడ్పిటిసి కి పోటీ చేసే బలం సరిపోతుందా..?

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 28:** ఆవ భూముల పోరాటాల యోధుడు అడపా శ్రీనివాస్ కు కూటమి ప్రభుత్వంలో పదవి లభిస్తుందా లేక అఖిలపక్షంతో చేతులు కలిపి పోరాటం ఉధృతం చేస్తాడా వేసి చూడాల్సి ఉంది. ప్రస్తుతం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అనుచరుడుగా కొనసాగుతున్న అడపా శ్రీనివాస్ కు కూటమి పార్టీ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. ఆవ భూముల పోరాట యోధుడిగా ( బూరుగుపూడి డాక్టర్ గా మంచి పేరు ఉంది) ఇటీవలే ఆయన బూరుగుపూడి గ్రామం నుండి సర్పంచిగా పోటీ చేయనని జనసేన పార్టీ తరపున ఎవరైనా పోటీ చేస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తానని సన్నిహిత మిత్రులకు తెలియజేశారు. ఇదిలా ఉండగా గతంలో అఖిలపక్షం అధ్యక్షుడుగా ఉన్న అడపా శ్రీనివాస్ అఖిలపక్ష సభ్యులు తరచూ ఫోన్ చేసి మీటింగ్ ఏర్పాటు చేయండి మళ్లీ మీరే అధ్యక్షుడిగా ఉండి కొనసాగాలని చెప్పడం జరిగింది. ఇటు జనసేన పార్టీలో ఉంటూ ఎటువంటి ప్రోటోకాల్ పదవిలేని అడపా శ్రీనివాస్ ఆయన ఎటు వెళ్ళాలో ఆలోచనలో పడ్డారు.ఆయన రానున్న లోకల్ ఎలక్షన్లో ఎంపీపీ, జడ్పిటిసి కి పోటీ చేసే ఆలోచన ఉన్నట్లు సన్నిహిత మిత్రులు తెలియజేశారు. ఆయన గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద ఎన్నో పోరాటాలు చేసి ఎదిరించి కేసులు పెట్టించుకున్న అడపాకు అసలు పదవి దక్కుతుందా లేదా అనేది వేచి చూడాల్సిన ఉంది.

## మాజీ మంత్రి తోట పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 28:** మాజీ మంత్రి, వైసిపి జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తోట నరసింహం శుక్రవారం పలువురిని పరామర్శించారు. నీలాద్రి పేట గ్రామానికి చెందిన నక్క సత్యనారాయణ గుండెకు శస్త్ర చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన్ను తోట నరసింహం పలకరించారు. ఆరోగ్య జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బొడ్డు వెంకట రాజును పలకరించారు. ఆయన వెంట కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామకుర్తి రామచంద్ర మూర్తి, జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, గోకవరం చౌదరి, నీలాద్రిరావుపేట గ్రామ సర్పంచ్ మలంపాక సురేష్ బాబు, కాకి శ్రీను, గడ్డం సురేంద్ర, మట్ట శ్రీను, చిట్టిమని వీరమురళి, నక్క వీరన్న, నక్క వెంకటేశ్వరరావు, పాలచర్ల నరేంద్ర, నీలాద్రిరావుపేట గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## జనం కోసం జమాల్ ఖాన్

ఆదివాసీ గ్రామ రహదారి మరమ్మత్తులు చేసిన జనం మనిషి జమాల్ ఖాన్






**చింతూరు, పెన్ పవర్ నవంబర్ 28:**ఆదివాసీ గ్రామస్తుల కష్టాలు తెలుసుకున్న వెంటనే స్పందించడం ద్వారా జనం కోసం జమాల్ ఖాన్ మరోసారి తన సేవా స్పృహను చాటుకున్నాడు. కుయుగూరు నుంచి బంధం గుంపు వరకు భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న రహదారిని మరమ్మతు చేయాలని గ్రామస్తులు చేసిన వేడికను అనుకూలంగా స్వీకరించిన జెకెసి ట్రస్ట్ ఛైర్మన్, తెలుగుదేశం మండల అధ్యక్షుడు మొహమ్మద్ జమాల్ ఖాన్ స్వయంగా అక్కడికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులు నడవలేని స్థితికి చేరిన రహదారిని తిరిగి ఉపయోగంలోకి తేవడానికి జమాల్ ఖాన్ తన సొంత వ్యయంతో మరమ్మత్తు పనులను వేగంగా ప్రారంభించారు. ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్‌ను తరలించి, జెసిబి సాయంతో ప్రమాదకర గోతులను నింపించారు. రహదారికి అడ్డుగా ఉన్న చెట్లను తన చైన్ మిషన్ సహాయంతో తొలగించారు. మొత్తం ప్రక్రియను ఆయన స్వయంగా స్థలంలోనే నిలబడి పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఆదివాసీ గ్రామానికి తక్షణమే రహదారి సౌకర్యం కల్పించినందుకు కుయుగూరు బంధం గుంపు ప్రజలు జమాల్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకెసి ట్రస్ట్ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు, ఎస్కే రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 28:** గత మూడు సంవత్సరాల నుంచి పరారీలో ఉన్న ముద్దాయిని జగ్గంపేట పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించి జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో తోకల వెంకటేశులు నేషం లక్ష్మితో సహజీవనం చేసేవాడు. అయితే ఆమె చికెన్ కూర వండలేదని కర్రతో తలపై కొట్టి చంపేశాడు. దీనిపై అప్పట్లో జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేసి ముద్దయిని అరెస్టు చేశారు. అయితే ముద్దాయి గత మూడు సంవత్సరాల నుంచి కోర్టుకు హాజరు కాకుండా పరారయ్యాడు. పరారీలో ఉన్న ముద్దాయిని పోలీసులు అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని సీఐ తెలిపారు.

## ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 28.**

ఉపాధి హామీ పథకంలో ముంచంగిపుట్టు మండలంలో పని చేస్తున్న ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం జరిగాయి. కార్యవర్గం నూతన అధ్యక్షుడిగా వెంగడ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా వంతాల సునంతరావు, గౌరవ అధ్యక్షులుగా లోకి నాయక్ రాజేంద్ర ఎన్నికయ్యారు. సలహాదారులుగా అంబిరు కేశవరావు, పూజారి గణపతి ఎన్నిక కాగా, కార్యదర్శిగా మఠం ముక్కి రాంబాబు, కోశాధికారులుగా మినుముల మణి, దేసిది పుష్ప ఎన్నికకాబడ్డారు. క్షేత్ర సహాయకుల కార్యవర్గ సభ్యులుగా కిలో భరత్, కోడా నీలకంఠం, కిల్లో కృష్ణారావు, వంతల పొదలం, తమర్భ భూపన్న దొర, కొర్రా పవిత్ర మోహన్ లు ఎన్నికకాబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంగడ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత జీవిత భత్యాల పెంపుదల కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# శంషాబాద్ విమానశ్రయం మించి... బెజవాడ విమానశ్రయం




బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

విజయవాడ విమానాశ్రయంలో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు తుదిదశకు చేరాయి. గ్లాస్, స్టీల్ స్ట్రక్చర్‌తో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం 80 శాతం పూర్తయింది, మిగిలిన 20 శాతం పనులు మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతర్గత పనులు, ముఖ్యంగా ఇంటీరియర్ పనులు, ఈ నాలుగు నెలల కాలంలో పూర్తి కావాల్సి ఉన్నాయి. టెర్మినల్ అభివృద్ధి చెందుతున్న సమయంలో, 40 కోట్లతో నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, ఏబీసీ కాంప్లెక్సులు అందుబాటులోకి వచ్చాయి. అలాగే, కొత్త ఆప్రాన్ పనులు కూడా పూర్తి అయ్యాయి, ఇవి భారీ విమానాలను పార్కింగ్ చేయడానికి అనుకూలంగా తయారయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ పనులు 95 శాతం పూర్తయ్యాయి, ఇక్కడకు చేరుకోవడానికి శంషాబాద్ తరహా మినీ ఫ్లైఓవర్ కూడా ఏర్పాటు చేయబడింది, ఇదిది కూడా దాదాపు 90 శాతం పూర్తయింది.విజయవాడ విమానాశ్రయ కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌లో దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ప్రత్యేక చాంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, అధికార కార్యాలయాలు, గెస్ట్ హౌస్, అరైవల్స్, డిపార్చర్స్, కస్టమ్స్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, కమర్షియల్ బ్లాకులు వంటి అనేక సదుపాయాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా, సెంట్రలైజ్డ్ ఏసీ, పర్యావరణహిత విద్యుత్ వ్యవస్థలు, కన్వేయర్ బెల్ట్స్ వంటి ఆధునిక సదుపాయాలు టెర్మినల్‌లో ఏర్పాటు కానున్నాయి. వెయిటింగ్ ఏరియాలు, మూడు ఏరో బ్రిడ్జిల నిర్మాణం 90 శాతం పూర్తయ్యాయి, కాంక్రీట్ స్ట్రక్చర్ కూడా పూర్తి అయింది. వాటి మీదుగా ప్రయాణికులు విమానంలో నేరుగా ప్రవేశించవచ్చు.ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పనులన్ని శరవేగంగా కొనసాగుతున్నాయి, మరిన్ని డిజైన్ పనులు ఈ నెల మూడో వారంలో చేపట్టనున్నారు అధికారులు. గార్డెనింగ్, అంతర్గత రోడ్లు, కార్ పార్కింగ్ ప్రాంతం కూడా సిద్ధమయ్యాయి, వీటిని సోలార్ ఎనర్జీతో సన్నద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందిచారు అధికారులు. ఇక మొత్తానికి ఈ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే ఈ గన్నవరం ఎయిర్‌పోర్టు దక్షిణ భారతదేశంలో ఉన్న మరో ప్రధాన విమానాశ్రయాలో ఒకటా అవతరించనుంది

# పల్లెల్లో పండుగ 2.0

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు

# క్లిష్టంగా మారుతున్న కృష్ణా జలాలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

:రెండు తెలుగు రాష్ట్రాల మధ్యనే కాదు, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంతో కూడా కృష్ణా జలాల అంశం మరింత క్లిష్టంగా మారుతోంది. ఈ సమస్యపై ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దగా వ్యాఖ్యలు చేయకుండా నిశ్శబ్దంగా వ్యవహరించారు. అవసరమైనప్పుడు మాత్రమే స్పందిస్తూ, సముద్రంలో వృథాగా కలుస్తున్న నీటిని అన్ని రాష్ట్రాలు కలిసి ఉపయోగించుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణ , కర్ణాటక మాత్రం తమ తమ వాదనలను గట్టిగా ముందుకు పెడుతున్నాయి.ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదీ జలాల కేటాయింపును తిరిగి పరిశీలించాలని కేంద్రాన్ని కోరుతోంది. మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు మాత్రమే జలాల పంపిణీ జరిగిందని, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కొత్త కేటాయింపు జరగలేదని చెబుతోంది. విభజన తర్వాత తమ సాగు భూములు పెరిగిన నేపథ్యంలో, వాటాకు సరిపోయే నీరు ఇప్పటికీ అందడం లేదని తెలంగాణ వాదిస్తోంది.ఈ వివాదం తీవ్రం అవుతున్న తరుణంలో ఏపీ ప్రభుత్వ వాదన మాత్రం పెద్దగా బయటకు రావడం లేదు. జలవనరుల శాఖ కేంద్రానికి తమ అభిప్రాయాన్ని తెలియజేశామని చెబుతోంది. ఇదిలా ఉండగా, తెలంగాణ ప్రభుత్వం ఈ మొత్తం వివాదంపై సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పరిణామాల మధ్య వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తూ, కృష్ణా జలాల పునః సమీక్ష వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.అంతలోనే ఈ వ్యవహారం త్వరలోనే సుప్రీంకోర్టు విచారణకు రానుండటంతో ఏపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు, నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కృష్ణా జలాల పునః సమీక్షకు ఏపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్రస్తుత వినియోగం జరుగుతోందని సుప్రీంకోర్టుకు స్పష్టంగా వివరించాలని సూచించారు.అలాగే, సముద్రంలో కలుస్తున్న అధిక నీటిని వృథా చేయకుండా వినియోగించుకునే అవకాశాన్ని కూడా కోర్టు ముందు బలంగా ప్రస్తావించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టి వాదనలు వినిపించే బాధ్యత జలవనరుల శాఖదేనని, ఈ విషయంలో ఎలాంటి వెనుకడుగు వేయరాదని చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తానికి, కృష్ణా జలాల వివాదం మళ్లీ ముందుకు వచ్చి రాజకీయ వేడి పెంచిన సమయంలో, ఏపీ ప్రభుత్వం కూడా కోర్టులో బలంగా నిలబడే సిద్ధతను చూపుతోంది.

# సంక్రాంతి బాదుడు షురూ..

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666




సంక్రాంతి పండుగ దగ్గర పడుతుండటంతో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు ఛార్జీలను విపరీతంగా పెంచుతున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ నుండి విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి వంటి నగరాలకు వెళ్లే రైళ్లు, ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులలో టిక్కెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. దీని వలన ప్రయాణికులు ప్రైవేట్ బస్సు సర్వీసులపై ఆధారపడవలసి వస్తోంది. ఇదే ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్రావెల్స్ దండుకుంటున్నాయి.రవాణా శాఖ, రైల్వే విభాగాలు ప్రత్యేక బస్సులు, రైళ్లను ప్రకటించడంలో ఆలస్యం చేస్తున్నాయని, దీని వలన ప్రైవేట్ బస్సుల టికెట్లకు డిమాండ్ మరింత పెరుగుతుందని కొందరు ఆరోపిస్తున్నారు. జనవరి 9, 10 తేదీలు పండుగ సీజన్‌కు దగ్గరగా ఉండటంతో బుకింగ్‌లు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. ఏపీఎస్‌ఆర్టీసీ 50 శాతం గరిష్టంగా అదనపు పండుగ ఛార్జీలను వసూలు చేస్తుండగా, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు రెండు నుండి మూడు రెట్లు ఎక్కువ ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఛార్జీలను పెంచడంపై పదేపదే ఫిర్యాదులు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై రవాణా శాఖ విమర్శలు ఎదుర్కొంటోంది.హైదరాబాద్–విశాఖపట్నం మార్గంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఛార్జీ రూ.1,889 కాగా, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు సీటర్‌కు రూ.5,000 నుండి రూ.5,999 వరకు, స్లీపర్ బెర్త్‌కు రూ.6,999 వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం మధ్య ప్రయాణానికి ఏపీఎస్‌ఆర్టీసీ ఛార్జీ సూపర్ లగ్జరీ సర్వీస్‌కు రూ.1,032 నుండి స్లీపర్‌కు రూ.2,338 వరకు ఉంటుంది. అయితే ప్రైవేట్ బస్సులు సీటర్ టిక్కెట్లకు రూ.2,599 నుండి రూ.4,999 వరకు, స్లీపర్‌కు దాదాపు రూ.5,999 వరకు వసూలు చేస్తున్నాయి.అదేవిధంగా హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్రయాణీకులు సాధారణంగా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులలో రూ.440 చెల్లిస్తారు. కానీ ప్రైవేట్ ఆపరేటర్లు సీటర్‌కు రూ.1,750 నుంచి రూ.1,790 మధ్య తీసుకుంటున్నారు. స్లీపర్‌లో రూ.3,500 నుంచి రూ.5,999 మధ్య ఛార్జీలను నిర్ణయించారు. హైదరాబాద్–బెంగళూరు మార్గంలో ఏపీఎస్‌ఆర్టీసీ స్లీపర్ టికెట్ ధర రూ.1,203, అయితే ప్రైవేట్ బస్సు ఛార్జీలు ఆపరేటర్‌ను బట్టి రూ.2,799 నుంచి రూ.6,899 మధ్య ఉంటాయి.

# ముందుకు సాగని కోటి సంతకాలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

రావాలి.. మళ్లీ గెలవాలి.. వచ్చేది కూడా మనమే.. ఇక దూకుడే.. ఫీల్డ్‌లోనే ఉండాలి.. గ్రౌండ్ ప్రిపేర్ చేసుకోవాలి.. లీడర్లకు వైసీపీ అధినేత జగన్ పదేపదే చేస్తున్న దిశానిర్దేశం ఇది. వచ్చే ఎన్నికల వరకు జనంలోనే ఉండి..గెలిచి తీరాలని ఆశ పడుతున్నారు. అందుకోసం గతేడాది నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు.జిల్లాల టూర్ చేపడుతారనని చెప్పి..ఇప్పటివరకు పెద్దగా యాక్టీవిటీ ఏం చెప్పట్టలేదు వైసీపీ అధినేత. అడపా తడపా పర్యటనలు చేస్తున్న జగన్ యాక్షన్ ప్లాన్ మార్చేస్తున్నారని అంటున్నారు. అయితే అధినేత ప్రణాళిక అమలు కాకుండా సొంత పార్టీ నేతల నుంచే బ్రేకులు పడుతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీని గ్రౌండ్ లెవెల్ వరకూ పటిష్ఠం చేయాలని జగన్ భావిస్తున్నారట. బూత్ స్థాయి దాకా కమిటీలు వేయాల్సిన బాధ్యత అయితే పాటీ నేతల మీదే పెట్టారు.లీడర్లు మాత్రం నియోజకవర్గాలను వదిలేసి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లేకపోతే ఫారిన్‌కు చక్కర్లు కొడుతున్నారట. అయితే న్యూఇయర్ నుంచి గేర్ మార్చి స్పీడ్ పెంచాలని జగన్ ప్లాన్ చేస్తున్నారట. ఈ ఏడాది మధ్యలోనే జిల్లాల పర్యటన చేపడుతానంటూ ప్రకటించిన వైసీపీ అధినేత ఇప్పటివరకు జిల్లాల పర్యటనకు ప్లాన్ చేయలేదు.అయితే జనవరి తర్వాత ఆయన డిస్ట్రిక్ టూర్లకు ప్రణాళిక రచిస్తున్నట్లు చెబుతున్నారు. ఆరు నెలల పాటు జగన్ జిల్లాల టూర్ సాగుతుందని అంటున్నారు. జిల్లాల పర్యటన తర్వాత 2026 జూలై 7, 8 తేదీల్లో వైసీపీ ప్లీనరీని నిర్వహించి..2027 జనవరి నుంచి జగన్ మహా పాదయాత్రకు శ్రీకారం చుడతారు అని అంటున్నారు.ఇక స్థానిక పోరు స్టార్ట్ అయ్యే లోపే జగన్ జిల్లాల టూర్‌కు ప్లాన్ చేస్తున్నారట. ఫిబ్రవరి నుంచి జగన్ జిల్లాల పర్యటనకు షెడ్యూల్ ప్రిపేర్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై జగన్ పిలుపునిచ్చిన కోటి సంతకాల ఉద్యమం ఎంతవరకు వచ్చిందో క్లారిటీ లేదని వైసీపీ నేతలే చర్చించుకుంటున్నారు. తన హయాంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందన్న ఆరోపణలతో జగన్ గత నెల 9న కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రకటించారు.నర్సీపట్నం మెడికల్ కాలేజీ భవనాల పరిశీలనకు వెళ్లిన వైసీపీ అధినేత..అ క్కడే కోటి సంతకాల ఉద్యమంపై ప్రకటన చేశారు. అక్టోబరు 10 నుంచి నవంబర్ 25 వరకు వివిధ దశల ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఆందోళనల్లో చివరి రోజు అయిన నవంబర్ 25 రాష్ట్ర గవర్నర్ నజీర్‌ను కలిసి ప్రజల అభ్యంతరాలను తెలియజేస్తామని ప్రకటించారు.అయితే ముందుగా చెప్పిన ప్రకారం మెడికల్ కాలేజీలపై ఆందోళనలు చేసిన వైసీపీ..ఆ తర్వాత సైలెంట్ అయిపోయినట్లు విమర్శలు ఎదుర్కొంటోంది. జగన్ పిలుపుతో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యకర్తలు ఆందోళనలు చేశారు. కానీ అధినేత మాత్రం ఎక్కడా, ఎప్పుడూ ఈ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేయలేదంటున్నారు. ఇక చివరికి గవర్నర్‌కు కోటి సంతకాల పత్రాలు సమర్పించాల్సిన రోజున ఆ కార్యక్రమం జరగలేదు. కోటి సంతకాల ఉద్యమంపై వైసీపీ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ ముందుగా చెప్పిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం గవర్నర్‌ను కలుస్తారని అంతా భావించారు. జగన్ ఆ విషయం మరచిపోయారో లేక ఇంకో రోజుకు వాయిదో వేశారో కానీ, ఆయన మంగళవారం పులివెందుల పర్యటనకు వెళ్లిపోయారు. ఇదే సమయంలో వైసీపీలో ఇతర నాయకులు ఎవరూ కూడా కోటి సంతకాల ఉద్యమంపై ఎలాంటి ప్రకటన చేయలేదు.అసలు కోటి సంతకాల కార్యక్రమం ఉందా లేక మరోసారి నిర్వహిస్తారా అనేది క్లారిటీ లేదు. మెడికల్ కాలేజీలపై వైసీపీ చేపట్టిన ఉద్యమంతో కూటమి ప్రభుత్వం ఇరకాటంలో పడటం ఖాయమన్న చర్చ జరిగినా..చివరికి ఆ కార్యక్రమాన్ని వైసీపీనే చివరిదాక తీసుకెళ్లలేకపోయిందన్న టాక్ నడుస్తోంది.

# లోకల్ బాడీ పోల్స్ రెడీ అవుతున్న పార్టీలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



ఈ గట్టున లోకల్ ఫైట్ పొలిటికల్ హీట్‌ను పెంచుతోంది. ఆ గట్టున స్థానిక సమరం ఊరిస్తోంది. తెలంగాణలో ఇప్పటికే వాయిదాల మీద వాయిదాలు పడ్డ లోకల్ బాడీ ఎన్నికలు..రెడీ టు ఫైట్‌గా మారాయి. ఇక ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అవుతోంది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేస్తున్నాయ్. బిగ్ ఫైట్ అయిపోయి అప్పుడే 18 నెలలు అవుతోంది. నెక్ట్స్ జరగబోయే ఎన్నికలకు ఇప్పుడొచ్చే లోకల్ బాడీ పోల్సే కీలకం. అందుకే స్థానిక పోరుపై ఇప్పటి నుంచే ఏపీలో రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక ఎన్నికలు పెట్టేందుకు సర్కార్ సిద్ధమవుతోందట. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు సన్నాహాలు స్టార్ట్ అయ్యాయి. పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను రెడీ చేసుకుంటుంది రాష్ట్ర ఎన్నికల సంఘం.ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగుస్తుంది. 2026 మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం చట్టంలో ఉంది. దాంతో జనవరిలోనే ఎన్నికలకు వెళ్లే ఎలా బాగుంటుందని భావిస్తోందట కూటమి సర్కార్.అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. ఒకవేళ అప్పటిలోగా కులగణన పూర్తి కాకపోతే మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట పంచాయతీలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని మున్సిపాలిటీలు, ఆ వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.అధికార ధీమాతో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు లోకల్ ఫైట్‌కు సై అంటున్నారు. విపక్ష వైసీపీలో మాత్రం డైలమాలో కనిపిస్తోంది. ఫ్యాన్ పార్టీ లీడర్లు ఎవరూ స్థానిక ఎన్నికలపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అధికారంలో ఉన్నప్పుడు లోకల్ బాడీస్‌లో 99 శాతం స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. అప్పట్లో అధికారం అండతో మెజార్టీ స్థానాల్లో ఏకగ్రీవం అయ్యేలా ఆ పార్టీ నేతలు చక్రం తిప్పారన్న చర్చ ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో లీడర్లు, కార్యకర్తలు నిరాశలో ఉన్నారు. గతంలో ఉన్నంత యాక్టీవ్‌గా కనిపించడం లేదు.గతంలో ఏకపక్ష విజయాలను సాధించిన వైసీపీ..ఇప్పుడు కనీసం పోటీ ఇచ్చే పరిస్థితి ఉందా? అన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికీ ఆ పార్టీకి చాలా నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లు లేరు. ఒకవేళ నియోజకవర్గ సమన్వయకర్తలు ఉన్నా..పెద్దగా యాక్టీవ్‌గా పనిచేయడం లేదు. పైగా రాష్ట్రస్థాయిలో కూడా వైసీపీ స్థానిక ఎన్నికలపై ఎలాంటి ముందస్తు సన్నాహాలు మొదలుపెట్టినట్లు కనిపించడం లేదు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమికి..పవర్ కోల్పోయి విపక్షంలో ఉన్న వైసీపీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద పరీక్షగా మారబోతున్నాయి.అయితే జనరల్ ఎలక్షన్స్‌లో ఓడి..జగన్ సొంత ఇలాకాలో రెండు జడ్పీటీసీ సీట్లను కోల్పోయిన వైసీపీ..లోకల్ పోరుపై ఎటూ తేల్చుకోలేకపోతోందన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ పోటీ చేస్తే మాత్రం కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకత కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటోందట ఫ్యాన్ పార్టీ. లోకల్ లీడర్లు మాత్రం పార్టీ అండగా ఉంటేనే తాము ఎన్నికల బరిలోకి దిగుతామని అంటున్నారట. పార్టీ భరోసా ఇవ్వాలంటే నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు యాక్టీవ్‌గా పనిచేస్తే స్థానిక నేతలకు ధైర్యం ఉంటుంది. కానీ వైసీపీలో చాలా చోట్ల ఇంచార్జ్‌లు, లీడర్లు చురుకుగా పనిచేయడం లేదు.లోకల్ బాడీ ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే నియోజకవర్గ ఇంచార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తున్నారట జగన్. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలను పిలిచి క్లాస్ తీసుకున్న జగన్..యాక్టీవ్‌గా పని చేయకుంటే ఆల్టర్నేట్ చేసుకుంటానని తేల్చి చెప్పారు. స్థానిక ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే వైసీపీ అధినేత లీడర్లకు దిశానిర్దేశం చేసినట్లు టాక్ నడుస్తోంది.అధికారంలో ఉన్న కూటమి మాత్రం లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లేందుకు ఇదే సరైన టైమ్ అని లెక్కలు వేసుకుంటోందట. ప్రభుత్వంపై ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్ ఉంది. ఇంకా మూడేళ్లు ప్రభుత్వం ఉంటుంది. అధికారం కలిసి వస్తుందని..మెజార్టీ స్థానాలు గెలుచుకోవచ్చని స్కెచ్ వేస్తోందట. కూటమి పార్టీలు కూడా ఎవరికి వారుగా తమ బలం పెంచుకునేందుకు స్థానిక ఎన్నికలే సరైన ఫ్లాట్‌ఫామ్‌గా భావిస్తున్నాయట. వచ్చే ఎన్నికల నాటికి ఇంకా బలపడాలనుకుంటున్న బీజేపీ..జిల్లా కమిటీలను యాక్టీవ్ చేసి..తమకు క్యాడర్, లీడర్లు ఉన్న చోట్ల..టికెట్లు తీసుకొని గెలిచి తీరాలని ప్లాన్ చేస్తోందట.అటు జనసేన కూడా గోదావరి జిల్లాలతో పాటు..రాయలసీమ జిల్లాల్లో సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేస్తోందట. టీడీపీ ఓవరాల్‌గా రాష్ట్రంలో అన్ని జడ్పీ ఛైర్మన్ స్థానాలు, మున్సిపల్ పీఠాలు, మేయర్ పదవులు స్వాధీనం చేసుకునేందుకు పావులు కదుపుతోందట. ఏపీ స్థానిక సమరం షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందా? ఒకవేళ లోకల్ బాడీ పోల్స్ వస్తే పార్టీల స్ట్రాటజీస్ ఎలా ఉండబోతున్నాయనేది చూడాలి.

## ముస్తాక్ అలీ ట్రోఫీలో మరో చెన్నై ప్లేయర్ సెంచరీ..

# ఒంటి చేత్తో ముంబైని గెలిపించాడు





**హైదరాబాద్ పెన్ పవర్:** సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్స్ సత్తా చాటుతున్నారు. ఇటీవలే ఉర్విల్ పటేల్ 31 బంతుల్లోనే సెంచరీ చేసి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. తాజాగా మరో యువ ఆటగాడు 18 ఏళ్ళ ఆయుష్ మాత్రే శతకం బాది అదరహో అనిపించాడు. శుక్రవారం (నవంబర్ 28) లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో విదర్భతో జరిగిన మ్యాచ్ లో 53 బంతుల్లో అజేయంగా 110 పరుగులు చేసి ముంబై జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు. మాత్రే ఇన్నింగ్స్ లో 8 ఫోర్లు, 8 సిక్సర్లు ఉండడం విశేషం. ముంబై జట్టులో స్టార్ ప్లేయర్స్ ఉన్నా ఈ యంగ్ టాలెంటెడ్ మాత్రం తన బ్యాటింగ్ తో ప్రధాన ఆకర్షణగా మారాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఆయుష్ మాత్రే చేరాడు. సీజన్ మధ్యలో కెప్టెన్ ఋతురాజ్ గైక్వాడ్ గాయపడడంతో మాత్రేను చెన్నై తీసుకుంది. తొలి సీజన లో ఈ ముంబై బ్యాటర్ అద్భుతంగా రాణించాడు. ఓపెనర్ గా ఆడిన ఈ చిచ్చర పిడుగు 7 ఐపీఎల్ మ్యాచ్ ల్లో 190 స్ట్రైక్ రేట్‌తో 240 పరుగులు చేయడం విశేషం. 2026 ఐపీఎల్ సీజన్ లో మాత్రేను చెన్నై రిటైన్ చేసుకుంది. చెన్నై మాత్రను భవిష్యత్ సూపర్ స్టార్ గా భావిస్తోంది. ఆసియా కప్ అండర్-19లో ఇండియాకు కెప్టెన్ గా ఎంపికైన కొన్ని గంటలకే మాత్రే తన బ్యాటింగ్ తో మోత మోగించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటిగ్ చేసిన విదర్భ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఓపెనర్లు అథర్వ తైడే (64), అమన్ మొఖడే

(61) హాఫ్ సెంచరీలతో రాణించారు. మిగిలిన వారు విఫలం కావడంతో విదర్భ రెండు వందల మార్క్ చేరుకోలేకపోయింది. లక్ష్య ఛేదనలో మాత్రే సెంచరీతో ముంబై 17.5 ఓవర్లలో అలవోకగా విజయం సాధించింది. అజింక్య రహానె (0), హార్దిక్ తమోర్ (1) త్వరగానే ఔటయ్యారు. ఈ దశలో మాత్రే సూర్యకుమార్ యాదవ్ (30 బంతుల్లో 35), శివం దూబే (19 బంతుల్లో 39లి) లతో కలిసి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు.

# కోహ్లీ, రోహిత్ పై టీమిండియా బౌలింగ్ కోచ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వెటరన్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 2027 వన్డే ప్రపంచకప్‌లోనూ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అభిప్రాయపడ్డాడు. కీలక టోర్నమెంట్లలో ఒత్తిడిని ఎదుర్కొని, ట్రోఫీలు గెలిచిన వారి అనుభవం జట్టుకు ఎంతో ముఖ్యమని నొక్కిచెప్పాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో మోర్కెల్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సందర్భంగా మోర్కెల్ మాట్లాడుతూ, "రోహిత్, కోహ్లీ కచ్చితంగా నాణ్యమైన ఆటగాళ్లు. వారు కఠోర సాధన చేయడానికి, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టడానికి సిద్ధంగా ఉన్నంత వరకు జట్టులో కొనసాగవచ్చు. నేను ఎప్పుడూ అనుభవాన్నే నమ్ముతాను. అలాంటి అమూల్యమైన అనుభవం మరెక్కడా దొరకదు. వారు ఎన్నో ట్రోఫీలు గెలిచారు, పెద్ద టోర్నమెంట్లలో ఎలా ఆడాలో వారికి బాగా తెలుసు. కాబట్టి, మానసికంగా, శారీరకంగా వారు సిద్ధంగా ఉన్నారని భావిస్తే, తప్పకుండా ఆడవచ్చు. ప్రపంచకప్‌కు ఇంకా చాలా సమయం ఉంది" అని వివరించారు. వారిద్దరికీ బౌలింగ్ చేయడం ఎంత కష్టమో మోర్కెల్ తన సొంత అనుభవంతో పంచుకున్నారు. "నేను వారికి వ్యతిరేకంగా ఎన్నో మ్యాచ్‌లు ఆడాను. వారికి బౌలింగ్ చేసేటప్పుడు నాకు నిద్రలేని రాత్రులు గడిచాయి. ఒక బౌలర్‌గా వారిని ఎదుర్కోవడానికి ఎలాంటి సన్నద్ధత అవసరమో నాకు తెలుసు. కాబట్టి, వారిద్దరూ ప్రపంచకప్‌లో ఆడాలనే వాదనకు నా పూర్తి మద్దతు ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ ఓడినా, రోహిత్ శర్మ అద్భుతంగా రాణించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. విరాట్ కోహ్లీ కూడా చివరి మ్యాచ్‌లో అజేయంగా 74 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చాడు. ప్రస్తుతం ఆదివారం రాంచీలో దక్షిణాఫ్రికాతో జరగనున్న మ్యాచ్‌లో ఈ ఇద్దరు ఆటగాళ్లు కీలక పాత్ర పోషించనున్నారు. ఇదే సమయంలో, దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో 2-0 తేడాతో ఓటమిపాలైనప్పటికీ, ఫార్మాట్ మారడం జట్టుకు కలిసొస్తుందని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశాడు. "గత రెండు వారాలు మాకు నిరాశ కలిగించాయి. కానీ ఇప్పుడు మేం దాని నుంచి బయటపడి, వైట్ బాల్ క్రికెట్‌పై పూర్తి శక్తిని కేంద్రీకరించాం. రోహిత్, విరాట్ వంటి సీనియర్ల రాకతో జట్టులో కొత్త ఉత్సాహం నెలకొంది" అని తెలిపాడు. అయితే, ఈ సిరీస్‌కు కొత్తగా కెప్టెన్‌గా నియమితులైన శుభ్‌మన్ గిల్ మెడ గాయంతో, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్లీహ గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో దూరమయ్యారు. వారిద్దరూ ప్రస్తుతం వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నారని, వేగంగా కోలుకుంటున్నారని మోర్కెల్ తెలిపారు. గిల్, శ్రేయస్ ఇద్దరూ తమ సన్నద్ధతను ప్రారంభించారని, త్వరలోనే జట్టులోకి తిరిగి వస్తారని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఐపీఎల్ వేలానికి ముందు పృథ్వీ షా మెరుపులు.. 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** గత కొంతకాలంగా ఫామ్ కోల్పోయి, జట్టులో చోటు కోసం ఇబ్బంది పడుతున్న యువ ఓపెనర్ పృథ్వీ షా మళ్లీ తన పాత దూకుడును ప్రదర్శించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా ఇవాళ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర కెప్టెన్‌గా బరిలోకి దిగి విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 36 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 66 పరుగులు చేసి, రాబోయే ఐపీఎల్ మినీ వేలానికి ముందు ఫ్రాంచైజీలకు బలమైన సంకేతాలు పంపాడు.

కోల్‌కతాలోని సాల్ట్ లేక్ క్యాంపస్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ నిర్దేశించిన 192 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మహారాష్ట్రకు పృథ్వీ షా అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 23 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి తన ఉద్దేశాన్ని చాటాడు. మరో ఓపెనర్ అర్షిన్ కులకర్ణితో కలిసి తొలి వికెట్‌కు 73 బంతుల్లోనే 117 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. రుతురాజ్ గైక్వాడ్ జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో మహారాష్ట్రకు షా కెప్టెన్సీ వహిస్తున్నాడు. గత ఏడాది పేలవ ఫామ్, క్రమశిక్షణ సమస్యల కారణంగా పృథ్వీ షా ఐపీఎల్ కాంట్రాక్ట్ కోల్పోయిన విషయం తెలిసిందే. ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేయడంతో వేలంలో ఏ జట్టూ అతడిని కొనుగోలు చేయలేదు. ముంబై జట్టులో అవకాశాలు లేకపోవడంతో ఈ సీజన్‌లో మహారాష్ట్రకు మారాడు. ఈ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో కేవలం 5 పరుగులకే ఔటైనప్పటికీ, కీలకమైన రెండో మ్యాచ్‌లో ఒత్తిడిని అధిగమించి కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. డిసెంబర్ 15న అబుదాబిలో ఐపీఎల్ మినీ వేలం జరగనున్న నేపథ్యంలో పృథ్వీ షా ప్రదర్శన అతడికి మళ్లీ అవకాశాలు తెచ్చిపెట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఫామ్‌ను కొనసాగిస్తే, అతడిని దక్కించుకోవడానికి ఫ్రాంచైజీలు పోటీపడే అవకాశం ఉంది.

**అనసూయ తన అందమైన చీర ఫోటోలతో పండుగ వైబ్స్‌ని తీసుకువస్తుంది**



# చీరలో శ్రీలీల గుబులు పుట్టించే ట్రీట్



తనదైన ప్రతిభతో ప్రజల హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న శ్రీలీల పోటీలో ఎందరు ఉన్నా తన రేంజ్ వేరే లెవల్ అని ప్రతిసారీ నిరూపిస్తోంది. ఈ బ్యూటీ టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. అన్ని పరిశ్రమల్లోని టాప్ హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది. ఓవైపు కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా శ్రీలీల వరుస ఫోటోషూట్లతో అన్ లిమిటెడ్ ట్రీట్ ఇస్తోంది. 24 ఏళ్ల ఈ బ్యూటీ ఇప్పుడు చీరలో తన అందచందాలను ఎలివేట్ చేసిన తీరుకు కుర్రకారు సాహో అనేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో గుబులు పెంచుతోంది. డార్క్ గ్రీన్ కలర్ శారీలో బీచ్ పరిసరాలలో ప్రత్యేకంగా ఈ ఫోటోషూట్ ని ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. సముద్రపు అంచున నల్లని మట్టి దిబ్బలపై సాహసోపేతంగా శ్రీలీల ఈ ఫోటోషూట్ లో పాల్గొంది. ఈ యూనిక్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

ప్రస్తుతం బాలీవుడ్ లో ఆరంగేట్రమే కార్తీక్ ఆర్యన్ సరసన శ్రీలీల అవకాశం అందుకుంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న రొమాంటిక్ మ్యూజికల్

డ్రామాకు %-%తు మేరీ జిందగీ హై%-% అనే అధికారిక టైటిల్‌ను ఫిక్స్ చేసారు. ఆషిఖి తరహాలో అద్భుతమైన మ్యూజికల్ డ్రామా నేపథ్యంలో ప్రేమకథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తుండడం ఆసక్తికరం. మే 2026లో ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. 2025 చివరి నాటికి టాకీ పూర్తవుతుంది. పోస్ట్-ప్రొడక్షన్ పాటల చిత్రీకరణ 2026 ప్రారంభంలో జరుగుతుంది. మే 2026 లో సినిమాని విడుదల చేస్తారు. మరోవైపు శ్రీలీల టాలీవుడ్ లోను పలు క్రేజీ ప్రాజెక్టులకు కమిట్ అయింది. మాస్ జాతర ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. పరాశక్తి, ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి భారీ చిత్రాలలోను ఈ బ్యూటీ నటించనుంది.

కెరీర్ లో మొదటిసారి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన %-%ఉస్తాద్ భగత్‌సింగ్%-%లో నటించే అవకాశం దక్కించుకుంది. ఈ క్రేజీ సినిమాలో తన పాత్ర చిత్రణ కోసం శ్రీలీల ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోంది. హరీష్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో పవన్ పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా నటించనున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com